

# సంబురంగా అలయ్.. బలయ్

**హైదరాబాద్, అక్టోబరు 3 ప్రభాతవార్త**

అలయ్ బలయ్ అదిరింది. ఆత్మీయ ఆలింగనాల మధ్య సాగింది. తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు అద్దం పట్టింది. నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో శుక్రవారం 'అలయ్ బలయ్' సంబురంగా కొనసాగింది. హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ కూతురు విజయలక్ష్మి ఆధ్వర్యంలో తెలంగాణ సంప్రదాయం ఉట్టిపడేలా ఘనంగా నిర్వహించారు. అతిథులను ముందుగా కోయ, డోలు, కోలాటం, పులివేషం వంటి రాష్ట్ర సంప్రదాయనృత్యాలను ప్రదర్శిస్తూ కళాకారులు స్వాగతించారు. ముఖ్య అతిథులుగా రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, కేంద్ర మంత్రులు జి.కిషన్‌రెడ్డి, అర్జున్‌సింగ్ మేఘావాల్, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యానాయుడు, మేజర్ జనరల్ అజయ్ మిశ్రా, మాజీ సీజేఐ జస్టిస్ ఎన్.వి. రమణ, మాజీ గవర్నర్ విద్యాసాగర్‌రావు, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, నారాయణ, వి.హనుమంతరావు, కోదండరామ్, మందకృష్ణ, ఎంపిలు డాక్టర్ లక్ష్మన్, విశ్వేశ్వర్‌రెడ్డి, రఘునందన్‌రావు, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామ్‌చందర్‌రావు, ఏపీ ఎమ్మెల్యే సుజనాచౌదరి, సినీనటులు నాగార్జున, బ్రహ్మానందం, సుద్దాల అశోక్ తేజలతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నేతలు, ప్రముఖులు హాజరయ్యారు. వివిధ రంగాలకు చెందిన ప్రముఖులను సన్మానించారు. అనంతరం అతిథుల కోసం సుమారు 60 రకాల నోరూరించే తెలంగాణ సంప్రదాయ వంటకాలను వడ్డించారు.

**అలయ్ బలయ్‌లో అదిపోయే వంటకాలు ...**

జొన్నరొట్టెలు, మక్కగారెలు, మలీదముద్దలు, యాటవేపుడు, మాంసం కూర, తలకాయ, బోటి, కోడిపులుసు, చికెన్ ఫ్రై, పొట్టురొయ్యలు, బగారా, మటన్ బిర్యానీ, చికెన్ బిర్యాని, చేపల పులుసు, సర్వపిండి, ఎండుచేపలు, డబల్ రోటి, దాల్చా, పచ్చిపులుసు, ముద్దపప్పు, సల్ల, సల్ల చారు, చింతతొక్కు, ముంత శనగలు, గుడాలు, బబ్బర్లు, మురుమురాలు, అటుకులు, చుడువా, గరంగరం మసాలాలు, సకినాలు, గారెలు వంటి అనేక తెలంగాణ వంటకాలు అతిథులకు ఆత్మీయతతో వడ్డించారు.








# హైదరాబాద్ వార్త


# తెగ తాగేశారు..!

## దసరా రికార్డు స్థాయిలో మద్యం అమ్మకాలు





**హైదరాబాద్, అక్టోబరు 3 ప్రభాతవార్త**

హైదరాబాద్ సహా ఉమ్మడి రంగారెడ్డి జిల్లాల్లో మద్యం అమ్మకాలు ప్రభుత్వానికి భారీ ఆదాయాన్ని సమకూర్చాయి. దసరా పండుగ సందర్భంగా నగరంలోరికార్డు స్థాయిలో మద్యం అమ్మకాలు జరిగాయి. సెప్టెంబర్ 30, అక్టోబర్ ఒకటవ తేదీల్లో మందు బాబులు భారీగా మద్యం కొనుగోలు చేశారు. గత పది రోజుల్లో హైదరాబాద్ లోని 80 షాపుల ద్వారా సుమారు 47 కోట్లు, సికింద్రాబాద్ పరిధిలోని 99 షాపుల ద్వారా 42 కోట్లు, మల్కాజ్‌గిరిపరిధిలోని 88 షాపుల ద్వారా 49కోట్లు, మేడ్చల్‌పరిధిలోని 114 షాపుల ద్వారా 56 కోట్ల అమ్మకాలు జరిగాయని సమాచారం. కాగా సాధారణ రోజులతో పోలిస్తే సెప్టెంబర్ 26 నుంచి మద్యం అమ్మకాలు రెట్టింపయ్యాయి. అయితే అక్టోబర్ 2న గాంధీ జయంతి సందర్భంగా మద్యం అమ్మకాలతో పాటు మాంసం దుకాణాలు బంద్ అయ్యాయి. దీని ఎఫెక్ట్ దసరా పండుగపై పడింది. అక్టోబర్ 2న గాంధీ జయంతి తోపాటు దసరా పండుగ కూడా వచ్చింది. ఆరోజు మద్యం షాపులు బంద్ నేపథ్యంలో ఒక రోజు ముందుగానే అంటే అక్టోబర్ 1వ తేదీనే వైన్ షాపుల వద్ద రద్దీ పెరిగింది. వైన్ షాపులు, లిక్కర్ మార్ట్ ముందు మందు బాబులు క్యూ కట్టిన పరిస్థితి. ఈ క్రమంలో దసరా, అక్టోబర్ 2 ఒకే రోజు వచ్చినప్పటికీ అంతకు ముందు రోజు భారీగా మద్యం విక్రయాలు జరిగాయని ఎక్సైజ్ శాఖ వెల్లడించింది. గ్రేటర్ లోని హైదరాబాద్, సికింద్రాబాద్, మేడ్చల్, మల్కాజిగిరి, వికారాబాద్, శంషాబాద్, సరూర్‌నగర్ ఎక్సైజ్ జిల్లాల పరిధిలో 674 మద్యం దుకాణాలు ఉన్నాయి.

**గాంధీ జయంతి, దసరా ఒకేరోజు రావడంతో..**

గాంధీ జయంతి, దసరా ఒకేరోజు రావడంతో బ్లాక్ లో లిక్కర్ అమ్ముతూ ఇలా కొందరు డ్రై డేను సొమ్ము చేసుకునేందుకు ప్రయత్నించారు. మూడు రోజుల్లో 6 లక్షల 71 వేల కేసుల లిక్కర్ సేల్ అయింది. బీర్లు ఏరులై పారాయి. 7 లక్షల 22 వేల కేసుల బీర్లు అమ్ముడుపోయాయంటే దసరా దావత్తు ఎంత జోరుగా సాగాయో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు.

గతేడాది దసరా పండుగ సీజన్ తో పోల్చితే మద్యం అమ్మకాలు 76 శాతం పెరిగాయి. గాంధీ జయంతి, దసరా ఒకేరోజు వచ్చినా ఆ డ్రై డే ఎఫెక్ట్ మద్యం అమ్మకాలపై ఏమాత్రం కనిపించ లేదు. డ్రైడే అని మద్యం ప్రియులకు క్లారిటీ ఉండ టంతో రెండు, మూడు రోజులు ముందుగానే మద్యం కొని తెచ్చి పెట్టుకున్నారు. అందువల్ల..ఆ డ్రై డే ఎఫెక్ట్ లిక్కర్ అమ్మకాలపై ఏమాత్రం పడకపోవడం గమనార్హం. తాగాక చాలకపోతే పండుగ రోజు దొరికే ఛాన్స్ లేదనో.. ఏమో.. ప్రతీ ఏడాది కంటే ఈ ఏడాది దసరా పండుగకు లిక్కర్ సేల్స్ జరంత గట్టిగానే నడిచాయి. కాగా అనుమతులు లేకుండా ఇంట్లో మద్యం నిల్వ చేసి అమ్మకాలు చేస్తున్న వ్యక్తిని సౌత్ జోన్ టాస్క్ ఫోర్స్ పోలీసులు అరెస్ట్ చేశారు. మీర్‌చౌక్ చెం దిన నర్సింగరావును పోలీసులు అరెస్ట్ చేశారు. 57.2 లీటర్ల 60 వేలకు పైగా విలువ చేసే వివిధ బ్రాండ్లకు చెందిన 318 బాటిళ్లను సీజ్ చేశారు.

# రూ. 53.3 కోట్లతో నిర్మించిన ఆర్ఒబి ప్రారంభం

**చార్మినార్, అక్టోబరు 3 ప్రభాతవార్త :**

హైదరాబాద్ పాతబస్తీ ఫలక్‌నుమా వద్ద రూ. 52.3 కోట్ల వ్యయంతో నిర్మించిన సికింద్రాబాద్-ఫలక్‌నుమా బ్రాడ్‌గేజ్ లైన్‌లోని ఆర్‌ఓబీని శుక్రవారం బిసి సంక్షేమ శాఖ, హైదరాబాద్ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి పొన్నం ప్రభాకర్, జిహెచ్‌ఎంసి మేయర్ గద్వాల విజయలక్ష్మీ కలిసి ప్రారంభించారు. ఈకార్యక్రమంలో ఎఐఎంఐఎం అధ్యక్షుడు, హైదరాబాద్ ఎంపి అసదుద్దీన్ ఓవైసీ, రాజ్యసభ సభ్యులు ఎం.అనిల్ కుమార్‌యాదవ్, జిహెచ్ ఎంసి కమిషనర్ ఆర్.వి.కర్ణన్, బహదూర్‌పుర ఎమ్మెల్యే మహ్మద్ ముబీన్, చార్మినార్ ఎమ్మెల్యే మీర్ జుల్ఫికర్ అలీ, ఎంఐఎం నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కాగా పాతబస్తీకి చెందిన కాంగ్రెస్ నాయ కులకు ఆర్‌ఓబీ ప్రారంభోత్సవానికి సంబంధించిన సమాచారం అందకపోవటంతో హాజరు కాలేదు. ఫలక్‌నుమా వద్ద ఎంఐఎం బ్యానర్లు మాత్రమే కనిపించాయి.



ఆర్‌ఓబీ ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్, జిహెచ్‌ఎంసి మేయర్ విజయలక్ష్మి తదితరులు



అంబర్‌పేటలో జరిగిన దసరా సంబరాల్లో జి.కిషన్‌రెడ్డి

### తెలంగాణ జీవన విధానంలో
## దసరాకు ప్రత్యేక స్థానం ఉంది: కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, అక్టోబరు 3 ప్రభాతవార్త:**

దసరా పండువ తెలంగాణ సాంస్కృతిక జీవన విధానంలో ప్రత్యేక స్థానం ఉందని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డికి చెప్పారు. దసరా పండువను పురస్కరించుకుని గురువారం అంబర్‌పేటలో కేంద్ర మంత్రికి జమ్మి ఆకును బిజెపి సీనియర్ నాయకుడు చింతల శ్రీనివాస్‌ముదిరాజ్ అందజేసి దసరా శుభాకాంక్షలను తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. దసరా చెడుపై నుంచి సాధించిన విజయాలకు దసరా విజయదశమిగా భావించి దేశవ్యాప్తంగా ప్రజలు జరుపుకుంటారని, అంతేకాకుండా శుభసూచికంగా భావించి పాలపిట్టను దర్శించుకోవడం తెలంగాణకే ప్రత్యేకమన్నారు. దేశప్రజలందరూ సుఖ సంతోషాలతో ఈ పండుగను జరుపుకుంటున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి సెంట్రల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏడెల్లి అజయ్‌కుమార్, ఉపాధ్యక్షుడు కన్నె రమేష్‌యాదవ్, నాయకులు కంచె చంద్రశేఖర్‌ఎడెల్లి భాస్కర్, రాజుగుప్తా తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలందరు సుఖసంతోషాలతో ఉండాలి

### -హర్యానా పూర్వ గవర్నర్ బండారు దత్తాత్రేయ

**చిక్కడపల్లి, అక్టోబరు 3 ప్రభాతవార్త:**

ఉభయ తెలుగు రాష్ట్రాల ప్రజలందరు సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని డఅన్నారు. శుక్రవారం గాంధీఆసుపత్రి ఎదురుగా ఉన్న శ్రీ జగద్గురు శంకరాచార్య దక్షిణామ్నాయ శృంగేరి శారదా పీఠాధీశ్వర శ్రీమత్ పరమహంస పరివ్రాజకాచార్య భారతీతీర్థ మహాస్వామి, విధుశేఖర భారతీస్వామి అనుగ్రహ ఆశీస్సులతో శ్రీజ్ఞానసరస్వతి దేవాలయం ఆధ్వర్యంలో జరిగిన శ్రీదేవి శరన్నవరాత్రోత్సవాలను పురస్కరించుకుని జరిగిన కార్యక్రమంలో బండారు దత్తాత్రేయ ముఖ్యఅతిథిగా పాల్గొని పూజలు నిర్వహించి ప్రసంగించారు. ఆలయం ధర్మాధికారి కళావిఎస్. జనార్దన మూర్తి, సీఈవో పి.ఎ.మురళీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వేదపండితులు వేద ఆశీర్వచనం చేశారు. అంతకుముందు అమ్మవారి పల్లకీసేవ నేత్రపర్వంగా సాగింది. అనంతరం ఆలయం నిర్వాహకులు బండారు దత్తాత్రేయ తీర్థప్రసాదాలను అందించడంతో పాటు అమ్మవారి చిత్రపటాన్ని కళావిఎస్.జనార్ధనమూర్తి అందించారు.

## పిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్‌కు దసరా శుభాకాంక్షల వెల్లువ

**హైదరాబాద్, అక్టోబరు 3 ప్రభాతవార్త:** పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్‌గౌడ్, ప్రభుత్వ సలహాదారుడు వేణుగోపాల్‌ను శుక్రవారం కాంగ్రెస్ పార్టీ నేతలు శాలువతో సత్కరించి దసరా శుభాకాంక్షలు తెలిపారు. పిసిసి ప్రధానకార్యదర్శులు నాగభూషణం, కొమరయ్య, కాంగ్రెస్ పార్టీ ఖైరతాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి తోలుపునూరి కృష్ణగౌడ్, శ్రీకాంత్ తదితరులు వారిని కలుసుకొని పండుగ పర్వదిన అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మహేష్‌కుమార్‌గౌడ్ మాట్లాడుతూ దసరా పండుగ ప్రతి ఒక్కరూ సుఖశాంతులతో ఉండాలని ఆకాంక్షించారు. సిఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో బడుగు, బలహీన వర్గాలకు అభ్యున్నతికి కృషి చేస్తున్నారని తెలిపారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల వల్ల ఆర్థికంగా, రాజకీయంగా రాణిస్తారని పేర్కొన్నారు.



కేంద్రమంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న సజ్జనార్

## కేంద్ర మంత్రిని కలిసిన సజ్జనార్

**బేగంపేట అక్టోబరు 3, ప్రభాతవార్త :** హైదరాబాద్ నగర పర్యటనకు వచ్చిన కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్‌ను హైదరాబాద్ నగర పోలీసు కమీషనర్ సజ్జనార్ శుక్రవారం బేగంపేట విమానాశ్రయంలో మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రికి సీపీ సజ్జనార్ పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు.

## డబుల్‌బెడ్ రూం పట్టాలు పంపిణీ చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్, అక్టోబరు 3 ప్రభాతవార్త:** నగరంలో గతంలో డబుల్ బెడ్ రూం కేటాయించి కోర్టు కేసులో ఆగిపోయి కోర్టు నుండి క్లియరెన్స్ వచ్చిన చార్మినార్ ,మలక్ పేట, యాకత్‌పుర, చాంద్రాయణగుట్ట నియోజకవర్గాలకు సంబంధించిన లబ్ధిదారులకు మినిస్టర్ క్వార్టర్స్‌లో డబుల్‌బెడ్ రూం పట్టాలు పంపిణీ చేసిన హైదరాబాద్ ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్. ఈ కార్యక్రమంలో జీహెచ్ ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మీ ్మ, రాజ్యసభ సభ్యుడు అనిల్‌కుమార్ యాదవ్, ఎమ్మెల్యేలు ఇతర ముఖ్య నేతలు పాల్గొన్నారు. జిహెచ్‌ఎంసి ప్రాంత నివాసితులకు డబుల్ బెడ్ రూం ఇళ్ల కేటాయింపు పథకంలో భాగంగా, రంగారెడ్డిజిల్లా మహేశ్వరం మండలం మంకల్ గ్రామం లో డబుల్ బెడ్ రూం ఇళ్ల నిర్మాణాన్ని జిహెచ్‌ఎంసి చేపట్టింది. కలెక్టర్, రంగారెడ్డి హైదరాబాద్ జిల్లాకు చెందిన 1730 మంది లబ్ధిదారుల జాబితాను ప్రచురించారు. అలాగే మంకల్-ఫేజ్॥ స్థానంలో డబుల్ బెడ్ రూం ఇళ్లను కేటాయించారు. అందులో భాగంగా చార్మినార్, మలక్‌పేట, యాకత్‌పుర, చాంద్రాయణగుట్ట నియోజకవర్గంలో ఉన్న లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేశారు అంబర్‌పేట 134, బహుదూర్‌పుర 294, బండ్లగూడ 155, చార్మినార్, 209, సైదాబాద్ 206 ,ఇతర ప్రాంతాల్లో ఉన్న 28 డబుల్ బెడ్ రూంలలో మొత్తం 1024 మంది లబ్ధిదారుల్లో శుక్రవారం మంత్రి పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా 75 మంది పట్టాలు అందుకున్నారు. మిగిలిన లబ్ధిదారులకు స్థానిక ఎమ్మార్వో కార్యాలయంలో పట్టాలు పంపిణీ చేయనున్నారు.

# ఉస్మానియా ఆసుపత్రి భవనాల నిర్మాణ పనులు ప్రారంభం

- * 32 లక్షల చదరపు అడుగుల్లో 12 అంతస్తులతో భవనాలు
- * 2 వేల పడకలు, 29 మేజర్, 12 మైనర్ ఆపరేషన్ థియేటర్లు
- *1500 కార్ల పార్కింగ్ సౌకర్యం



ఉస్మానియా ఆసుపత్రి నూతన భవన నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న దృశ్యం

**హైదరాబాద్, అక్టోబరు 3 ప్రభాతవార్త :** అధునాతన సౌకర్యాలతో రెండు వేల పడకలతో ఉస్మానియా జనరల్ హాస్పిటల్ నూతన భవన సముదాయ నిర్మాణం దసరా పర్వదినాన ప్రారంభమైంది. గురువారం పూజలు నిర్వహించి నిర్మాణ పనులను ప్రారంభించారు. హైదరాబాద్‌లోని గోషామహల్ పోలీస్ స్టేడియంలో ఉస్మానియా ఆసుపత్రి నూతన భవనాలను నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించిన విషయం తెలిసిందే. ఈ భవనాల నిర్మాణానికి ఈ ఏడాది జనవరిలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శంఖుస్థాపన చేసిన సంగతి తెలిసిందే. గురువారం దసరా రోజు ప్రారంభమైన పనులు ఇక శరవేగంగా జరగనున్నాయి. ఉస్మానియా ఆసుపత్రి నూతన భవనాల నిర్మాణం రెండున్నర ఏళ్లలో పూర్తి కానున్నాయి. నూతన భవనాల సము దాయాన్ని 26 ఎకరాల విస్తీర్ణంలో 32 లక్షల చదరపు అడుగుల నిర్మాణ విస్తీర్ణంతో అభివృద్ధి చేయనున్నారు. ఇందులో రెండువేల పడకలు ఏర్పాటు చేస్తారు. ఈ ఆసుపత్రిలో హాస్పిటల్ బ్లాక్ ఒక్కటే 22.96 లక్షల చదరపు అడుగులు విస్తీర్ణంలో నిర్మిస్తారు. అకడమిక్ బ్లాక్, పురుష, మహిళా వసతి గృహ బ్లాకులు, ధర్మశాల, మార్చురీ, యుటిలిటీ బిల్డింగ్, సెక్యూరిటీ బిల్డింగ్ మిగిలిన తొమ్మిది లక్షల నాలుగు వేల చదరపు అడుగుల్లో నిర్మిస్తారు. రెండు స్థాయిల బేస్‌మెంట్ పార్కింగ్‌ను 1,500 కార్ల పార్కింగ్‌కు అనువుగా నిర్మించనున్నారు. ఆసుపత్రి సముదాయంలో 29 ప్రధాన, 12 చిన్న ఆపరేషన్ థియేటర్లు, హెలిప్యాడ్, రోబోటిక్ సర్జరీ థియేటర్లు, ట్రాన్స్‌ప్లాంట్ యూనిట్లు, సీవేజ్ ట్రీట్మెంట్, బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణ ప్లాంట్లు నిర్మిస్తారు. అలాగే నర్సింగ్, డెంటల్, ఫిజియోథెరపీ కాలేజీలు వేర్వేరుగా నిర్మించనున్నారు. రూఫ్‌టాప్ టెర్రస్ గార్డెన్లు, క్రాస్ వెంటిలేషన్ టెక్నాలజీలతో నిర్మించే ఆసుపత్రి నూతన భవనాలు నిరంతరాయంగా సహజమైన గాలిని అందించి రోగులకు సౌకర్యవంతమైన వాతావరణాన్ని అందించనున్నాయి.

# తుక్కు పాలసీ తుస్సు!

- నగరంలో భారీగా కాలం చెల్లిన బండ్లు
- వాహనదారుల నుంచి కొరవడిన స్పందన
- పాతవాటిని వదులుకోవడంపై నిరాసక్తత
- ప్రోత్సాహకాలు కల్పిస్తామన్నా పట్టించుకోని వైనం



**హైదరాబాద్, అక్టోబరు 3, ప్రభాతవార్త**

కాలంచెల్లిన వాహనాలను అరికట్టేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన తుక్కు పాలసీ తుస్సుమంటోంది. 15 ఏళ్లు దాటిన వాహనాలను స్వచ్ఛందంగా తుక్కుగా మార్చే వాహనదారులకు రవాణాశాఖ సముచితమైన ప్రోత్సాహకాలను ప్రకటించినా వాహనదారుల నుంచి ఆశించిన స్థాయిలో స్పందన రావడం లేదు. ఢిల్లీ వంటి నగరాల్లో కాలం చెల్లిన వాహనాలపై నిర్బంధంగా నిషేధం విధిస్తున్నారు. హైదరాబాద్‌లో మాత్రం అందుకు భిన్నమైన పరిస్థితి నెలకొంది. పాత వాహనాలను తుక్కుగా మార్చేందుకు ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేసినా.. ప్రస్తుతం ఒక నెల వ్యవధిలో కనీసం 25 వాహనాలు కూడా తుక్కు కావడం లేదని అధికారులు చెబుతున్నారు. తుక్కు బండ్లు రోడ్లపై యథేచ్ఛగా తిరుగుతూ పొగలు చిమ్ముతున్నాయి. ప్రమాదకరమైన సల్ఫర్, కార్మనోమోనాక్సైడ్ వంటి కాలుష్య కారకాలతో ప్రజారోగ్యాన్ని ప్రమాదంలోకి నెట్టేస్తున్నాయి.

**వ్యక్తిగత వాహనాలే టాప్...**

-నగరంలో 15 ఏళ్లు దాటిన వాటిలో వ్యక్తిగత వాహనాలే టాప్‌లో ఉన్నాయి. రవాణా శాఖ లెక్కల ప్రకారం సుమారు 17 లక్షల బైక్లు, మరో 3.5 లక్షల కార్లు తిరుగుతున్నాయి. రవాణా వాహనాల కేటగిరీలో ఆర్టీసీ బస్సులు, స్కూల్ బస్సులు, ఆటోలు తదితర వాహనాలు సైతం కాలపరిమితి ముగిసిన తర్వాత వినియోగంలో ఉన్నాయి. ఇవి కాకుండా మరో లక్ష వరకు సరుకు రవాణా వాహనాలు ఉన్నట్లు అంచనా గ్రేటర్లో 13 వేలకుపైగా స్కూల్ వాహనాలు ఉంటే వాటిలో 2500 వరకు డొక్కు బస్సులే.

-సుమారు 1.4 లక్షల ఆటోరిక్షాల్లో కనీసం 25 వేలకు పైగా కాలం చెల్లినవే. ఇవి కాకుండా వెయ్యికి పైగా ఆర్టీసీ బస్సులు, 4 వేల మ్యాక్సీ క్యాబ్‌లు ఉన్నాయి. ఇటు వ్యక్తిగత వాహనాలు, అటు రవాణా వాహనాలు అన్నీ కలిపి 25 లక్షల వరకు ఉన్నట్లు అంచనా. ఈ వాహనాల నుంచి వెలువడే కాలుష్య కారకాల్లో పీఎం స్థాయి 2.5 శాతంవరకు ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. వాహనాల కండీషన్ బాగా లేకపోవడం వల్ల, ఇంజన్ దెబ్బతినడం, బ్రేకులు ఫెయిల్ కావడం వంటి కారణాల వల్ల రోడ్డు ప్రమాదాలు కూడా జరుగుతున్నాయి.

**గ్రీన్ ట్యాక్స్ చెల్లిస్తే సరి..**

-మోటారు వాహన చట్టం ప్రకారం 15 ఏళ్లు దాటిన రవాణా వాహనాలు గ్రీన్ ట్యాక్స్ చెల్లించి మరో 5 ఏళ్ల వరకు రెన్యువల్ చేసుకోవచ్చు. 20 ఏళ్లు దాటిన వ్యక్తిగత వాహనాలకు సైతం రిజిస్ట్రేషన్ పునరుద్ధరణ సదుపాయం ఉంది.

-ఈ వెసులుబాటుతో స్వచ్ఛంద స్క్రాపింగ్‌కు స్పందన రావడం లేదు. చాలామంది రెండో వాహనం ఉన్నప్పటికీ మొదటి వాహనాన్ని వదులుకోవడానికి నిరాకరిస్తున్నారు. ఒక ఇంట్లో ఒక పాత కారు, ఒక కొత్త కారు తప్పనిసరి అవసరంగా వినియోగిస్తున్నారు.

-ద్విచక్ర వాహనాల విషయంలోనూ పాతవి, కొత్తవి ఉంటున్నాయి. కానీ పాతవాటిని మాత్రం వదులుకోవడం లేదు.

**ప్రోత్సాహకాలు ఇలా..**

-కాలపరిమితి ముగిసిన వాహనాలను స్వచ్ఛందంగా తుక్కుగా మార్చుకొనే వాహనదారులకు కొత్తవాటి కొనుగోళ్లలో ప్రభుత్వం సముచితమైన ప్రోత్సాహాన్ని అందజేస్తుంది.

-కొత్త వాహనాల జీవితకాల పన్నులో రాయితీని ఇస్తున్నారు.

-రూ. 5 లక్షల విలువైన వాహనాల కొనుగోలుపై రూ.10 వేల రాయితీ ఉంటుంది.

-రూ.5-10 లక్షల ఖరీదైన వాహనాలపై రూ.20,000

-రూ.10-15 లక్షల ఖరీదు చేసేవాటిపై రూ.30,000

-రూ.15-20 లక్షల వరకు విలువైన వాహనాలను కొనుగోలు చేస్తే రూ.40,000 చొప్పున రాయితీ ఇస్తారు.

-తమ పాత వాహనాల తుక్కు సర్టిఫికెట్‌లను ఆర్టీఏలో అందజేస్తే ఈ రాయితీ లభిస్తుంది.



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి

## హైటెన్షన్ రోడ్డు నిర్మాణానికి రూ. 4 కోట్లు మంజూరు

**అల్వాల్, అక్టోబరు 3 ప్రభాతవార్త:** హైటెన్షన్ రోడ్డు నిర్మాణానికి నాలుగున్నర కోట్లు మంజూరయ్యాయి. అల్వాల్ నుంచి కొంపల్లి జాతీయ రహదారికి అనుసందానంగా ఈ రోడ్డు ఉంది. గత కొంత కాలంగా రోడ్డు గుంతలు మయంగా మారి వాహనదారులకు నరకం చూపిస్తోంది. స్థానిక కాలనీలకు సంక్షేమ సంఘాల ప్రతినిధులు మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, కార్పొరేటర్ జితేందర్‌నాథ్‌లకు సమస్యను వివరించారు. మైనంపల్లి జిహెచ్ఎంసి, జోనల్ కమీషనర్లుకు సమస్యను వివరించి స్టాడింగ్ కమిటీలో నాలుగున్నర కోట్లు మంజూరు చేయించడం జరిగింది. అతి త్వరలోనే రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం కానున్న నేపథ్యంలో పంచ్‌షీల్ కాలనీకి చెందిన కమ్యూనిటీ హాల్‌లో మైనంపల్లితో పాటుగా కార్పొరేటర్ జితేందర్‌నాథ్‌ను కాలనీ వాసులు ఘనంగా సన్మానించారు.

## శ్రీ భూలక్ష్మీ దేవాలయంలో పూజలు



శ్రీభూలక్ష్మీ దేవాలయంలో పూజలు నిర్వహించిన పవన్‌ఖేరా, నీలిమ

**బేగంపేట అక్టోబరు 3,ప్రభాతవార్త :** దసరా శరన్నవ రాత్రి ఉత్సవాల లో చివరి రోజైన గురువారం రాత్రి బేగంపేట ప్రకాశంనగర్‌లోని శ్రీ భూలక్ష్మీ దేవాలయాన్ని ఏఐసీసీ మీడియా అండ్ పబ్లిసిటీ ఛైర్మన్ పవన్ ఖేరా, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు, సనత్‌నగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోట నీలిమలు దర్శించుకున్నారు. ఈ సందర్బంగా ఆలయ ధర్మకర్త విశాల్‌సుధాం ఆధ్వర్యంలో వారికి ఘన స్వాగతం పలికారు. వారితో పూజలు నిర్వహింపజేసి తీర్థ ప్రసాదాలను అందించారు. శాలువాలు, పూల దండలతో సత్కరించారు. అమ్మ వారి పటాలను బహుకరించారు. ఈ కార్యక్రమంలో విశాల్‌సుధాంతోపాటు త్రికాల మనోజ్‌కుమూర్, చిరంజీవి, అర్చకులు మఠం సదాశివుడు తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్‌కు సత్కారం



డాక్టర్ లక్ష్మణ్‌ను సత్కరిస్తున్న పాశం సాయికృష్ణయాదవ్

**చిక్కడపల్లి, అక్టోబరు 3 ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరు ఒకరికొకరు సహకరించుకుంటూ ముందుకు సాగాలని బిజెపి ఓబీసీ సెల్ జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్ అన్నారు. శుక్రవారం దసరా పండుగ సందర్బంగా డాక్టర్ లక్ష్మణ్‌ను బిజెపి అడిక్‌మెట్ డివిజన్ అధ్యక్షుడు పాశం సాయికృష్ణయాదవ్ ఆధ్వర్యంలో కలిసి ఘనంగా సత్కరించి అభినందించారు. కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రొయ్యూరు శేషసాయి, యువమోర్చ కోకన్వీనర్ పి.శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## బలహీనవర్గాల పక్షపాతి మాజీ మంత్రి దామోదర్‌రెడ్డి

### -మాల మహానాడు రాష్ట్ర కమిటీ అధ్యక్షుడు తల్లమల్ల హసేన్



దామోదర్‌రెడ్డి మృతదేహానికి నివాళులు అర్పిస్తున్న తల్లమల్ల హసేన్

**చిక్కడపల్లి, అక్టోబరు 3 ప్రభాతవార్త:** బలహీనవర్గాల పక్షపాతి మాజీ మంత్రి రామ్‌రెడ్డి దామోదర్‌రెడ్డి అని పూర్వ సహాయ ప్రభుత్వ న్యాయవాది మాల మహానాడు తెలంగాణ రాష్ట్ర కమిటీ అధ్యక్షులు తల్లమల్ల హసేన్ అన్నారు. రామ్‌రెడ్డి దామోదర్‌రెడ్డి హఠాన్మరణం చాలా బాధాకరం అని అన్నారు. శుక్రవారం రామ్‌రెడ్డి దామోదర్‌రెడ్డి పార్థివ దేహాన్ని బాధా తప్తమైన హృదయంతో సందర్శించి ఆశ్రిత నివాళులర్పించి పుష్పాంజలి ఘటించారు. దామోదర్ రెడ్డి బలహీనవర్గాల రైతుల పక్షపాతి తుంగతుర్తి, సూర్యాపేట ప్రాంతాలలో సాగునీటి కోసం శ్రీరామ్ సాగర్ జలాలను తెప్పించుటకు ఆయన చేసిన కృషి అమోఘనీయం అని అన్నారు. రాష్ట్రంలోనే మొదటిది ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీఎంఎస్ జిల్లా ఛైర్మన్ ఎన్నికలలో 35 సంవత్సరాల క్రితమే నల్లగొండ జిల్లా కేంద్రానికి చెందిన నిరుపేద దళిత కుటుంబానికి చెందిన కత్తుల మైసయ్యను, డీసీఎంఎస్ నల్లగొండ జిల్లా ఛైర్మన్‌గా అన్ని తానై గెలిపించారని, 5 సార్లు ఎమ్మెల్యేగా రెండుసార్లు మంత్రిగా వారు చేసిన సేవలు మరువలేనివి అని అన్నారు.

## ముగిసిన సర్బోజ్జయినీ శ్రీదుర్గా పూజ ఉత్సవాలు

**చార్మినార్, అక్టోబరు 3 ప్రభాతవార్త :** పాతబస్తీలో సర్బోజ్జయినీ శ్రీదుర్గాపూజ ఉత్సవాలు గురువారం రాత్రితో ముగిసాయి .గత నెల 28వ తేదీన సర్బోజ్జయినీ శ్రీదుర్గా పూజ ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. బెంగాలీలు అధికంగా అధికంగా ఉన్న గుల్జారాహౌస్, చార్‌కమాన్, కోకరివాడి, షక్కర్‌కోట, ఘాన్సీబజార్, చేలాపుర, బండిఅడ్డ, ఝూలా, పెట్లాబుర్జు, చార్‌మహల్ ప్రాంతాలలో దసరా పండుగ సందర్బంగా భారీ శ్రీ దుర్గామాతవిగ్రహాలను మండపాలలో ప్రతిష్టించారు. బెంగాలీ సంప్రదాయ పద్దతిలో సర్బోజ్జయినీ శ్రీదుర్గా పూజ ఉత్సవాలు వైభవంగా జరిగాయి. ఐదు రోజుల పాటు శ్రీ దుర్గామాతకు పూజలు నిర్వహించిన అనంతరం దసరా పండుగరోజున ఘాన్సీబజార్ నుంచి శ్రీదుర్గామాత విగ్రహాలను ఊరేగింపుగా తీసుకెళ్లి హుస్సేన్‌సాగర్‌లో నిమజ్జనం చేశారు. ఈ సందర్బం గా చార్మినార్, హుస్సేనీఆలం పోలీసులు బందోబస్తును ఏర్పాటు చేశారు.



ఉత్సవాలలో పాల్గొన్న చార్‌కమాన్ బెంగాలీ అసోసియేషన్ ప్రతినిధులు

# 9న తరగతుల బహిష్కరణ.. కలెక్టరేట్లు ముట్టడి

### బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎంపి ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్ అక్టోబరు 3 ప్రభాతవార్త:** ఫీజుల బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ 5న రాష్ట్ర వ్యాప్తంగా డిగ్రీ ఇంజనీరింగ్ కళాశాలలు బహిష్క రించి కలెక్టరేట్లను బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృషయ్య పిలుపునిచ్చారు. రాష్ట్రంలో వివిధ కళాశాలలలో కోర్సులు చదివే 14లక్షల మంది విద్యార్థుల ఫీజుల బకాయిలు చెల్లించకపోతే యుద్ధ తప్పదని హెచ్చరించాడు. గతంలో రోశయ్య ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఇలాగే చేస్తే పెద్దఎత్తున ఉద్యమాలు చేయడంతో పెండింగ్‌లో ఉన్న బకాయిలు మొత్తం విడుదల చేశారని, ఇప్పుడు రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అదే మొండివైఖరి అవలంబిస్తుందని, అధికారంలో వచ్చి 72 నెలలు గడిస్తున్న చెల్లించ కుండా విద్యార్థుల జీవితాలలో ఆటలాడుతోందన్నారు. గత సంవత్సరం 16 సార్లు ధర్నాలు, ర్యాలీలు, కలెక్టరేట్ల ముట్టడి కార్యక్రమాలు చేసినా స్పందించక పోవడం దుర్మార్గం అని, గత సంవత్సరం కళాశాలల యాజమాన్యాలు నాలుగు రోజులు బంద్ జరిపారని, ఇప్పుడు బంద్ జరుపడానికి సన్నాహాలు చేస్తున్నారని, ఇంత జరుగుతున్నా స్పందించకపోవడం శోచనీయమన్నారు. ఫీజు బకాయిలు చెల్లించకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, మరోవైపు ఫీజులు చెల్లించాలని కళాశాల విద్యార్థులపై యాజమాన్యాలు ఒత్తిడి తెస్తున్నారని, కోర్సు పూర్తయిన వారికి సర్టిఫికెట్లు ఇవ్వడంలేదన్నారు. ఉద్యోగాలు పొం దిన వారు ఇతర దేశాలలో ఉద్యోగాలు వచ్చిన వారికి కూడా సర్టిఫికెట్లు ఇవ్వడం లేదని, దీనితో ఉద్యోగ అవకాశాలు కోల్పోయే పరిస్థితి ఏర్పడింద న్నారు. కాలేజీ యాజమాన్యాలు కష్టాలు కూడా చెప్పతరం కాదని, అద్దెభవనాల అద్దె కట్టడం లేదని, కళాశాల లెక్చరర్ల జీతాలు నెలల తరబడిఇవ్వక ఇబ్బందులు పడుతున్నారని, లెక్చరర్లు, జీతాలు రాక కుటుంబాలు పోషించుకోలేక ఇబ్బంది పడుతున్నారని, 14 లక్షల మంది విద్యార్థుల ఉప కార వేతనాల రీయింబర్స్‌మెంట్ బకాయిలు రూ.8 వేలకోట్లుఇవ్వడానికి అవరోధం ఏమిటని ప్రశ్నించారు. ఇదంతా చూస్తే బీసీలఉ బలహీన వర్గాలు చదువుకోరాదనే కుట్రాదిగి ఉందని,బీసీలు పేదవర్గాలు చదువుకుంటున్నారని, బీసీలు పేదవర్గాలు చదువుకుంటున్నారని అభివృద్ధి చెందరాదనే అసూయ ద్వేషం ఉందని, ఓర్వలేని తనమనే దుర్బుద్ది దాగిఉందని, ఫీజులు బడ్జెట్ ఇవ్వకపోతే రాష్ట్రంలో యుద్ధమే జరుగుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎస్సీ,ఎస్టీలకు ఈ పథకం కింద వేలకోట్లు కేటాయిస్తున్నారని, కేంద్ర ప్రభుత్వం వేల కోట్లు కేటటాయిస్తే వీటిని ఏం చేస్తున్నారని ప్రశ్నించారు.

## -వచ్చే సంవత్సరం రాయలసీమలో అలయ్-బలయ్ నిర్వహించాలి : విహెచ్

**గోషామహల్, అక్టోబరు 3 ప్రభాతవార్త:** మాజీ గవర్నర్ దత్తాత్రేయ ఆధ్వర్యంలో ప్రతి ఏటా విజయదశమి మరుసటి రోజు నిర్వహించే అలయ్-బలయ్ వేడుకలు వచ్చే విజయ దశమి మరుసటి రోజు రాయలసీమా ప్రాంతంలో నిర్వహించాలని దత్తన్నకు,ఆయన కుమార్తె విజయలక్ష్మికి మాజీ రాజ్యసభ సభ్యులు వి.హన్‌మంత్‌రావు విజ్ఞప్తి చేశారు. నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో నిర్వహించిన అలయ్-బలయ్ కార్యక్రమంలో పాల్గొన్న హన్‌మంత్‌రావును దత్తన్న సన్మానించారు. అనంతరం మాట్లాడాలని కోరడంతో మైక్ తీసుకొని మాట్లాడుతున్న సమయంలో దత్తన్న వచ్చిన అతిథులను సన్మానిస్తున్నాడు. దత్తన్న తన ప్రసంగాన్ని విన్ను,లేదా సన్మానం కొద్దిసేపు నిలుపు అనే సరికి దత్తన్న సన్మానం నిలిపివేసి విహెచ్ ప్రసంగాన్ని విన్నాడు. దత్తన్న తెలంగాణలో కొద్దిసేపు కొట్లాడుతాం తర్వాత అటు కలిసి ఉంటాం కాని రాయలసీమాలో కొట్టుకొని ప్రాణాలు తీసుకుంటున్నారని అందుకే తాను ఆలయ్-బలయ్ వచ్చే సంవత్సరం నిర్వహించు దత్తన్న అని విహెచ్ కోరాడు. అందుకు దత్తన్న చూద్దాం అనడం కొసమెరుపు

## బండారు దత్తాత్రేయకు సన్మానం

**బేగంబజార్, అక్టోబరు 3 ప్రభాతవార్త:** విజయానికి ప్రతీకగా జరుపుకునే పండుగే విజయదశమిని అని మాజీ గవర్నర్ బండారు త్తాత్రేయ పేర్కొన్నారు. ఈ పండుగకు ఎంతో విశిష్ట ఉందన్నారు. ఈసందర్బంగా దత్తన్నను తెలంగాణ భజరంగ్‌సేనా ఎస్.ఆర్.లక్ష్మన్‌రావుగుప్త శాలువ కప్పి సన్మానించారు. అమ్మ వారి ఆశీస్సులతో, ప్రజలు సుఖసంతోషంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమం లో సేనా ప్రతినిధులు మనోజ్ మొగుగిద్దా, నరేష్, రాఘవ, బండారు హరి, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా విజయదశమి పూజలు



పూజలు చేసిన ప్రజా ఏక్తాపార్టీ జాతీయ అధ్యక్షులు బోనాల శ్రీనివాస్‌గుప్త

**అఫ్జల్‌గంజ్, అక్టోబరు 3 ప్రభాతవార్త:** గోషామహల్ నియోజకవర్గంలోని పలు ప్రాంతాలల్లో విజయదశమి పూజలను ఘనంగా నిర్వహించారు. గురువారం విజయదశమి సందర్బంగా వివిధ ప్రాంతాలలో నిర్వాహకులు ప్రతిష్ఠించిన దుర్గామాత విగ్రహాలకు భక్తులు భక్తిశ్రద్దలతో పూజలు చేశారు. పలు ఆలయాలు భక్తుల రద్దీతో కిటకిటలాయి. బేగంబజార్, గౌలిగూడ, గోషామహల్, చాక్నవాడి ప్రాంతాలలో ప్రజలు ఎంతో భక్తి శ్రద్దలతో జరుపుకున్నారు. కాగా విజయదశమి వేడుకలో ప్రజా ఏక్తా పార్టీ జాతీయ అధ్యక్షులు బోనాల శ్రీనివాస్ గుప్త ప్రత్యేక పూజలు చేశారు.

## కేంద్ర మంత్రిని కలిసిన కార్పొరేటర్

**మైలార్‌దేవ్‌పల్లి, అక్టోబరు 3 ప్రభాతవార్త :** నగరంలోని హైటెక్స్‌లో జరిగిన జీటో కార్యక్రమంలో పాల్గొనటానికి విచ్చేసిన కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ను శుక్రవారం రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి ఇంఛార్జి, మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు.

## రోడ్డు ప్రమాదంలో వృద్ధుడు మృతి

**చార్మినార్, అక్టోబరు 3 ప్రభాతవార్త :**

రోడ్డు ప్రమాదంలో ఓ వృద్ధుడు మృతి చెందిన సంఘటన బండ్లగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఇన్‌స్పెక్టర్ దేవేందర్ కథనం ప్రకారం...పాతబస్తీ అలీజాకోట్లకు చెందిన రెహాన్ అలీ బిన్ మస్కతి గత నెల 30వ తేదీన చాంద్రాయణగుట్ట బ్రిడ్జి రహదారిలో కారును నడుపుతున్నాడు. అదే సమయంలో మహ్మద్ అర్షాద్ (63) అనే వృద్ధుడు ద్విచక్ర వాహనం వెనుక కూర్చుని ప్రయాణం చేస్తున్నాడు. కాగా రెహాన్ అలీ బిన్ మస్కతి కారు ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టింది. ఈ సంఘటనలో ద్విచక్ర వాహనం వెనుక కూర్చున్న మహ్మద్ అర్షాద్ తీవ్ర గాయాల పాలయ్యాడు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ అర్షాద్ శుక్రవారం మృతి చెందాడు. ఈ కేసును బండ్లగూడ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



## 'హాకా దీపావళి టపాకాయల డబుల్ ధమాకా'

### సూపర్‌బజార్‌లో ఇష్టం వచ్చిన టపాకాయలు తీసుకోవచ్చు

**సైఫాబాద్, అక్టోబరు 3 ప్రభాతవార్త:** గత 44 సంవత్సరాలుగా జంటనగరాలు, శివారు ప్రాంతాలలోని కోట్లాది మంది వినియోగదారులకు విశేషమైన సేవలు అందించిన రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థ హాకా ( ది హైదరాబాద్ అగ్రికల్చరల్ కో-ఆపరేటివ్ అసోసియేషన్) ఈ యేడాది దీపావళి పండుగ సందర్బంగా వినియోగదారులకు డబుల్ ధమాఖా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నది. ప్రతి ఏడాది వినియోగదారులకు సేవే లక్ష్యంగా ఎక్కవగా లాభాపేక్షా లేకుండా కోట్లాది రూపాయల విలువగల టపాకాయలను విక్రయిస్తున్నది. ఈ ఏడాది కూడా శివకాశి నుంచి ప్రత్యేకంగా తెప్పించిన వందలాది రకాల 'స్టాండర్డ్ బ్రాండ్' హాకా దీపావళి టపాయకాలను విక్రయించేందుకు రంగం సిద్ధం చేస్తున్నది. ప్రతి ఏడాది వినియోగదారులకు అడిగిన టపాకాయలు మాత్రమే హాకా విక్రయించేది. కాని ఈ ఏడాది మాత్రం అలా కాదు వినియోగదారులు డైరెక్ట్‌గా స్టాల్స్‌లోకి వెళ్ళి తమకు ఇష్టమైన కావాల్సిన టాపాకాయలను తీసుకునేలా సూపర్‌బజార్ల్‌లో వలే ఏర్పాట్లు చేస్తున్నది. స్టాల్స్‌లో వినియోగదారులు టపాకాయలు తీసుకుని క్యాష్ కౌంటర్ వద్దకు రావచ్చును. ఇందిరా పార్కు ఎదురుగా ఉన్న ఎన్టీఆర్ స్టేడియంలో ఆరు పెద్ద సూపర్ బజార్‌లాంటి స్టాల్స్‌ను హాకా ఏర్పాటు చేస్తున్నది. ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందు జాగ్రత్త చర్యలుగా అగ్నిమాపక దళం అధికారులు, పోలీసు అధికారుల నియమ నిబంధనల ప్రకారం ఏర్పాట్లు చేస్తున్నది. వినియోగదారుల సేవలే లక్ష్యంగా అనుభవజ్ఞులైన సిబ్బందితో హాకా దీపావళి టపాకాయలను ప్రతి ఏడాది విక్రయిస్తున్న మాదిరిగానే ఈ ఏడాది కూడా ఏర్పాటు చేస్తున్నది. పారి ్కంగ్ సౌకర్యం ఉచితంగా కల్పిస్తున్నది. ఈ ఏడాది మూడు కోట్లరూపాయల విలువగల టపాకాయలను విక్రయించి, వినియోగదారులకు సేవలు అందించాలనే లక్ష్యంతో ఉంది. అక్టోబరు 16వ తేదీ నుంచి 20వ తేదీ వరకు 24 గంటల పాటు స్టాల్స్ తెరిచే ఉంటాయిని తెలిసింది.

## అంబర్‌పేటలో రావణాసుర వధ

**హైదరాబాద్, అక్టోబరు 3 ప్రభాతవార్త:** అంబర్‌పేట మున్సిపల్ గ్రౌండ్ లో రాజమండ్రి బృందం నిర్వహించిన బాణాసంచా కార్యక్రమం జరిగింది. స్థానిక బురుజు గల్లీలోని గడి వద్ద పూజలు చేసుకొని జమ్మిపూజ నిర్వహించారు. దేవస్థానం ఏర్పాటుచేసిన వేదికపై రాష్ట్ర సాంస్కృతిక శాఖ కళాకారుల నృత్యాలు అందరిని అలరించాయి. ఈ సందర్బంగా పదితలల రావణదహనం కార్యక్రమం మాజీ రాజ్యసభ సభ్యుడు వి.హన్మంతరావు చేతుల మీదుగా ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా కేంద్ర బొగ్గగనుల శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి, హర్యానా పూర్వ గవర్నర్ బండారు దత్తాత్రేయ, అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, డిసిసి అధ్యక్షుడు డాక్టర్ రోహిన్ రెడ్డి, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎన్.గౌతమ్ రావు, కార్పోరేటర్లు విజయ కుమార్ గౌడ్,పద్మ వెంకటరెడ్డి, లావణ్య శ్రీనివాసగౌడ్, కమిటీ సభ్యుల కె దుర్గప్రసాద్‌రెడ్డి, గడ్డం లక్ష్మ ణ్‌గౌడ్, వైశంకర్ గౌడ్ ,రంగంపల్లి రాజు,బిందె మల్లికార్జున్‌గౌడ్, గడ్డం శ్రీధర్ గౌడ్ ,చెంగలి సుధాకర, దొమకొండ కిశోరె, డిసిపి బలస్వామి, అడిషనల్ డిసిపి నర్సయ్య, ఏసీపీ హరిశ్,సిఐ కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



మున్సిపల్‌గ్రౌండ్‌లో రావణాసుర వధ కార్యక్రమం నిర్వహించిన దృశ్యం

# అణ్వాయుధాలు మానవజాతి మనుగడకు ముప్పు

### వార్ 24వ ప్రపంచ కాంగ్రెస్ ప్రారంభసభలో పలువురు వక్తలు ఆవేదన

**సైఫాబాద్, అక్టోబరు 3 ప్రభాతవార్త:** ప్రపంచంలో 'అణ్వస్త్రాలు-అత్యంత దుష్టం' అని, అణుయుద్ధం మానవాళికి తిరుగులేని విపత్తని ఇంటర్నేషనల్ ఫిజిషియన్స్ ఫర్ ది ప్రివెన్షన్ ఆఫ్ న్యూక్లియర్ వార్ 24వ ప్రపంచ కాంగ్రెస్ ప్రారంభ సభలో పలువురు వక్తలు హెచ్చరించారు. ఐపిపిఎన్‌డబ్ల్యూ 24వ ప్రపంచ మహాసభ శుక్రవారం జపాన్‌లో ఘనంగా ప్రారంభమైంది. ఈ సభలో భారతదేశంతోపాటు 82 దేశాల నుంచి వైద్యులు ప్రతినిధులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐక్యరాజ్య సమితి అణు నిరాయుధీకరణ వ్యవహారాల కార్యాలయం అండర్ సెక్రటరీ జనరల్ ఇజుమి నాకమిట్సు వీడియో సందేశం ద్వారా కీలక ప్రసంగం చేశారు. వైద్యుల పాత్ర కేవలం ఆసుపత్రులకే పరిమితం కాకుండా ప్రజారోగ్య పరిరక్షణలోనూ కీలకంగా వ్యవహరించాలని ఆయన సూచించారు. హిరోషిమా-నాగసాకిలో 80 ఏళ్ళ క్రితం జరిగిన బాంబు దాడుల గాయాలు ఇంకా మానలేదని, ప్రస్తుతం ప్రపంచంలో ఉన్న 1200 అణు ఆయుధాలు మానవజాతి మనుగడకు ఎంతో ముప్పుని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఇకపై 'హిరోషిమా -నాగసాకి లేదు' అనే శాంతి సంకల్పాన్ని తరతరాలకు వారసత్వంగా అందించాలని ఆయన వైద్యులకు పిలుపునిచ్చారు. ఈ మహాసభలో భారత ప్రతినిధిగా పాల్గొన్న ఇండియన్ డాక్టర్స్ ఫర్ పీస్ అండ్ డెవలప్‌మెంట్ (ఐడిపిడి) జాతీయ నాయకుడు, అఖిల భారత శాంతి సంఘీభావ ప్రధాన



మహాసభలో ఇజుమి నాకమిట్సు వీడియా సందేశాన్ని ఆలకిస్తున్న డాక్టర్ దిడ్డి సుధాకర్, డాక్టర్లు

కార్యదర్శి డాక్టర్ దిడ్డి సుధాకర్ మాట్లాడుతూ అణ్వస్త్రాలు వివిధ దేశాల్లో శక్తి ప్రతీకలుగా కొనసాగడం మానవాళికి ప్రమాదకరమని హెచ్చరించారు. వివిధ దేశాలలో యురేనియం గనుల విస్తరణతోపాటు ఉన్న ప్రదేశాలను శుభ్రపరచపోవడం వల్ల సమాజం తీవ్ర ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. పాలస్తీనాలోని గాజా పిల్లలు జపాన్‌లోని హిరోషిమా-నాగసాకి పిల్లలు ఒకే విధమైన మానసిక గాయాలను పంచుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మానవ జాతి భవిష్యత్తు కోసం అణు నిరాయుధీకరణ ఉద్యమాలను ప్రపంచ వ్యాప్తంగా పటిష్టంగా నిర్మించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ మహాసభలో ఐపిపిఎన్‌డబ్ల్యూ సహాధ్యక్షుడు డాక్టర్ కార్లోస్ ఉమానా, ప్రఖ్యాత శాస్త్రవేత్త డాక్టర్ టాట్సుజిరో సుజుకి, ఐకాన్ కార్యనిరాహణాధికారి మెలిస్సా పార్క్ తదితరులు ప్రసంగించగా, భారత్‌లోని 10 రాష్ట్రాల నుంచి డా.అరుణ్‌మిత్ర, సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు కూనంనేని సాంబశివరావు, డా.సమత, పశ్య పద్మ, డా.కూనంనేని రజిని, డా.మాధవి, శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహాసభ వేదిక మీద జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అరించారు.



ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న కాంగ్రెస్ నాయకుల

## గండిపేటలో ఘనంగా దసరా వేడుకలు

**నార్సింగి, అక్టోబరు 1 ప్రభాతవార్త :** దసరా వేడుకలు గండిపేట మండలంలోని ప్రజలు ఘనంగా నిర్వహించుకున్నారు. అలాగే ఆర్ఎస్ఎస్ దశాబ్ది వేడుకలను స్వయం సేవక్‌లు ఘనంగా నిర్వహించుకున్నారు. మండల పరిధిలోని వట్టినాగులపల్లి, ఖానాపూర్, గండిపేట, కోకాపేట్, నార్సింగి, మణికొండ, పుప్పాలగూడ, నెక్‌నాంపూర్, మంచిరేవుల, బైరాగిగూడ, గంధంగూడ, హైదర్షాకోట్, పీరంచెరువు, బండ్లగూడ, కిస్మత్‌పూర్, హిమాయత్ సాగర్ గ్రామాలలోని వేలాది మంది ప్రజలు దసరా వేడుకలను భక్తి, శ్రద్దల మధ్య జరుపుకున్నారు. జమ్మి వృక్షానికి పూజలు చేసి, జమ్మిని ఒకరి కొకరు పెట్టుకొని ఆలింగనం చేసుకుంటూ పండగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌కు కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున తరలివెళ్లి పండగ శుభాంక్షలు తెలిపారు. గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ ఛైర్మన్ తలారి మల్లేష్ ముదిరాజ్, మణికొండ మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ కొండకల్ల రామకృష్ణారెడ్డి, బండ్లగూడ అధ్యక్షులు పూలపల్లి కృష్ణారెడ్డి, నార్సింగి మార్కెట్ కమిటీ చైర్మన్ వేణుగౌడ్, డైరెక్టర్ తలారి ప్రేమ్ కుమార్, బుద్దోలు శ్రీరాములు, ఏర్పుల కుమార్, శ్రవణ్ కుమార్, గంగాధర్ తదితరులు శుభాకంక్షలు తెలిపారు.

## శరన్నవరాత్రోత్సవాలు అందరికి శుభాలు జరగాలి

### -'ఆత్మబంధు' ఆచార్య డాక్టర్ పులిగడ్డ హనుమంతరాయశర్మ

**చిక్కడపల్లి, అక్టోబరు 3 ప్రభాతవార్త:** చిక్కడపల్లి శ్రీ వేంకటేశ్వరస్వామి వీధిలో నేతాజీ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న శ్రీదేవి శరన్నవరాత్రోత్సవాలలో భాగంగా శుక్రవారం వేదపండితులకు సత్కరించే కార్యక్రమం జరిగింది. అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు, మాజీ కార్పొరేటర్ పలుస బాల్‌రాజ్‌గౌడ్, అధ్యక్షుడు కందూరి కృష్ణ, శివకృష్ణ, చంద్రమోహన్‌గౌడ్, రావర్తి రాజగోపాల్, తమ్మనకృష్ణమూర్తి, మోటె కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ ఉత్సవాలు కళ్యాణ ఆనందపీఠాధ్యక్షుడు 'ఆత్మబంధు' ఆచార్య డాక్టర్ పులిగడ్డ హనుమంతరాయశర్మ పర్యవేక్షణలో వారి శిష్యబృందం సభ్యులు నాగరాజు శర్మ, సాయినాధశర్మ, గణేష్‌శర్మలను సత్కరించారు. కార్యక్రమంలో ఆలయం కమిటీ సభ్యులు నర్సింగరావు, లక్ష్మణ్‌రావు, రాయబారపు శ్రీనివాస్, ఉదయ్‌కుమార్‌గుప్త తదితరులు పాల్గొన్నారు. లోకకళ్యాణార్థం చేపట్టిన శరన్నవరాత్రోత్సవాలు ప్రజలందరికి శుభాలు జరగాలని ఆకాంక్షించారు.

## వడ్డేపల్లిలో దసరా ఉత్సవాలు

**కెపిహెచ్‌బి కాలనీ, అక్టోబర్ 3, ప్రభాతవార్త :** విజయదశమి సందర్బంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ఇంట్లో దసరా పండుగ ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఉదయం ఆయన కూకట్‌పల్లి శ్రీచిత్తారమ్మ ఆలయంలో పూజలు నిర్వహించిన అనంతరం వాహన పూజ చేశారు. సాయంత్రం కూకట్‌పల్లి రామాలయం నుండి ఊరేగింపుగా బయలుదేరి తాండ్రపాపారాయుడు సర్కిల్ వద్ద ఏర్పాటు చేసిన ధర్మధ్వజం (కాషాయ జెండా)ను ఎగురవేసి, అనంతరం శమీపూజలో పాల్గొన్నారు. తరువాత శ్రీ పట్టాభి సీతారాముల వారి దర్శనం గావించి, రవణ దహనం కార్యక్రమాన్ని వీక్షి ంచారు. అనంతరం బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు, అభిమానులను ఆత్మీయంగా ఆ లింగనం (అలై బలై) చేసుకొని దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్బంగా వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ దసరా పండుగ అనేది చెడుపై మంచి విజయాన్ని సూచించే పండుగ అన్నారు. ఈ పండుగ మనకు ధర్మం, న్యాయం, నీతి విలువలను పాటించాలనే స్ఫూర్తిని కలిగిస్తుందనీ సమాజంలో ఐకమత్యం, సోదరభావం బలపడాలని అందరికీ దసరా శుభాకాంక్షలు తెలిపారు.

## మహాత్మాగాంధీకి ఘన నివాళి



గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న రాష్ట్ర విద్యాశాఖ (సమగ్ర శిక్ష) డైరెక్టర్ రాధారెడ్డి, ఏఐసిసి కోఆర్డినేటర్ రవిశేఖర్ రెడ్డి

**హైదరాబాద్, అక్టోబరు 3 ప్రభాతవార్త:** వెంగళరావునగర్ కాలనీ సోషల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యములో గురువారం మహాత్మా గాంధీ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమములో ముఖ్య అతిథులుగా రాష్ట్ర విద్యాశాఖ (సమగ్ర శిక్ష) డైరెక్టర్ పి.రాధారెడ్డి, ఏఐసిసి కోఆర్డినేటర్ డాక్టర్ పి.వి.రవిశేఖర్ రెడ్డిలు పాల్గొని నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వెంగళరావునగర్ కాలనీ సీనియర్ సిటిజెన్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బాలకృష్ణ, వెంగళరావునగర్ కాలనీ సోషల్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు రిటైర్డ్ సూపరిండెంట్ ఆఫ్ జైల్స్ ఎం.రంగారావు,ప్రధాన కార్యదర్శి సారంగరావు, వైస్ ప్రెసిడెంట్ ప్రొఫెసర్ వరహాలరెడ్డి, ట్రెజరర్ హైకోర్ట్ న్యాయవాది ఎం.లక్షి ్మకాంత రావు,గురునాథ రావు,నాగరాజు, సిద్దు కుటుంబరావు,మారుతి తదితరులు పాల్గొన్నారు.

## మహాకాళీ అమ్మ దర్శనానికి పోటెత్తిన భక్తులు

**బేగంపేట, అక్టోబరు 3 ప్రభాతవార్త :** దసరా శరన్నవ రాత్రి ఉత్సవాలలో భాగంగా సికింద్రాబాద్ శ్రీఉజ్జయినీ మహాకాళీ అమ్మ వారి ఆలయంలో మహాకాళీదేవీ అలంకారంలో అమ్మ వారు భక్తులకు దర్శనం ఇచ్చారు. అమ్మ వారిని దర్శించుకునేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు దర్శించుకుని పూజలు నిర్వహించారు. దసరా పర్వదినం కావడంతో అమ్మ వారి దర్శనానికి జంట నగరాలతో పాటు రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి పెద్ద ఎత్తున తరలి వచ్చిన భక్తులు అమ్మ వారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ ఈ ఓ గుత్తా మనోహర్‌రెడ్డి ఆధ్వర్యంలో పటిష్టమైన ఏర్పాట్లు చేసారు. భక్తులకు తీర్ధ ప్రసాదాల వితరణ చేసారు.

## జ్యూవెలరీ షాపులో అగ్నిప్రమాదం

**బేగంబజార్, అక్టోబరు 3 ప్రభాతవార్త:** బేగంబజార్‌లోని కనిష్కస్ వన్ గ్రామ్ గోల్డ్ జ్యూవెలర్టీ షాపులో గురువారం రాత్రి అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. దసరా పండుగ నేపథ్యంలో నిర్వాహకులు షాపును మూసి వేయడంతో పెను ప్రమాదం తప్పింది. మొదటి అంతస్తులో మంటలు, చెలరేగడంతో అగ్నిమాపక సిబ్బందికి స్థానికులు సమాచారం ఇచ్చారు. సకాలంలో ఘటనా స్థలానికి చేరుకున్న అగ్ని మాపక సిబ్బంది మూడు ఫైర్ ఇంజిన్లతో మంటలు ఆర్పివేశారు. షాపులోని బంగారం,ఇతర సామాగ్రి,అగ్నికి ఆహుతి కావడంతో నష్టం వాటిల్లినట్లు పోలీసులు తెలిపారు. అగ్నిప్రమాదనికి గల కారణాలపై ఫైర్, పోలీసులు ఆరా తీశారు. ఈ కేసును పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## చోరీ కేసులో ఇద్దరి అరెస్ట్

**జూబ్లీహిల్స్ అక్టోబరు 3, ప్రభాతవార్త :** జూబ్లీహిల్స్‌లో అడ్డగించి దాడి చేసి సెల్ ఫోన్ లాక్కెళ్లిన ఘటనలో పోలీసులు అరెస్టు చేశారు. మరో నిందితుడు పరారీలో ఉండగా మరో నిందితుడు మైనర్‌గా గుర్తించారు. జూబ్లీహిల్స్ కథనం ప్రకారం సెప్టెంబర్ 30 ఉదయం 3 గంటల ప్రాంతంలో రహమత్‌నగర్‌కు చెందిన పింజారి సాధిక్(19) తన పని ముగించుకుని వెళ్తుండగా జూబ్లీహిల్స్‌లోని మెట్రోపిల్లర్ నంబర్ 1540 సమీపంలో బైక్‌పై వచ్చిన ఆగంతకుడు అతనిని అడ్డగించి దాడి చేసి అతని వద్ద ఉన్న సెల్‌ఫోన్‌ను లాక్కెళ్లారు సంఘటనపై బాధితుడు సాధిక్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేపట్టిన పోలీసులు బోరబండకు చెందిన పసుపులేటి అన్వేష్‌గా అలియాస్ అను(24) మహ్మద్ సోహేల్ అలియాస్ సోనూ(24)తో పాటు ఒక మైనర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మరో నిందితుడు ఎమ్‌డీ అజర్(23) పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. నిందితుల నుంచి ఒక సెల్‌ఫోన్, బైక్‌ను స్వాధీనం చేసుకున్నారు.



మహాత్మాగాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ తదివతరులు

## మహనీయుడు గాంధీజీ : ఎమ్మెల్యే తలసాని

**బేగంపేట అక్టోబరు 3, ప్రభాతవార్త :** అహింసా, సత్యాగ్రహాలను మార్గాలుగా చేసుకొని దేశ స్వాతంత్ర్యం కోసం కృషి చేసిన మహనీయుడు మహాత్మాగాంధీ అని మాజీమంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. గురువారం మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా ఎంజీ రోడ్డులోని ఆయన విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు అత్తెల్లి మల్లిఖార్జున్‌గౌడ్, అరుణాగౌడ్, బిఆర్ఎస్ అధ్యక్షుడు అత్తెల్లి శ్రీనివాస్‌గౌడ్, నాయకులు టి.శ్రీహరి, నాగులు, మహేష్‌యాదవ్, లక్ష్మీపతి, గణేష్ పాల్గొన్నారు.

## ఘనంగా గాంధీ జయంతి



గాంధీ విగ్రహం వద్ద కార్పొరేటర్ జితేందర్‌నాథ్ తదితరులు

**అల్వాల్, అక్టోబరు 3 ప్రభాతవార్త:** అల్వాల్‌లో గాంధీ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. రాజకీయ పార్టీలకు చెందిన నేతలు, కార్యకర్తలు విగ్రహాలకు పూలమాలలు సమర్పించారు. మచ్చబొల్లారంలోని గాంధీ విగ్రహానికి స్థానిక కార్పొరేటర్ జితేందర్‌నాథ్ పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు అశోక్‌రెడ్డి, లక్ష్మీకాంత్‌రెడ్డి, బొబ్బిలి సురేందర్‌రెడ్డి, శ్రీశైలంయాదవ్, శ్రీనివాస్‌గౌడ్, శకుంతలానాయుడు పాల్గొన్నారు.

**గాంధీనగర్‌లో...**



మహాత్మగాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న డాక్టర్ కె.లక్ష్మణ్

**చిక్కడపల్లి, అక్టోబరు 3 ప్రభాతవార్త:** గాంధీనగర్ డివిజన్‌లోని అభ్యుదయ హైస్కూల్ సమీపంలోని మహాత్మా గాంధి విగ్రహం వద్ద బీజేపీ ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మగాంధీ, మాజీ మంత్రి లాల్‌బహదూర్‌శాస్త్రి జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్ ఘనంగా నివాళులర్పించి ప్రసంగించారు. మహనీయుల జయంతులను పురస్కరించుకొని, స్వాతంత్ర సమరయోధులుగా మన దేశానికి,ప్రజలకు వారు అందించిన సేవలను కొనియాడారు. ఈ ప్రత్యేక రోజును పురస్కరించుకుని భారత ప్రధాని నరేంద్రమోడీ పిలుపుమేరకు విదేశీ వస్తువులు నిషేధించి, స్వదేశీ వస్తువులను వాడాలని, ప్రతి ఒక్కరు ఈ ప్రత్యేక రోజున ఖాదీ వస్త్రాలను కొనుగోలు చేయాలని సూచించారు. కార్యక్రమంలో బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయ్‌కుమార్, ఓబీసీమోర్చ జాతీయ అధ్యక్షులు పూస రాజు, డివిజన్ అధ్యక్షులు వి.నవీన్ కుమార్, సీనియర్ నాయకులు రత్న సాయి చంద్, శ్రీకాంత్, దామోదర్,జూలీగి రాజు, కృష్ణ ప్రసాద్, ఎం.ఉమేష్, వాణిశాస్త్రి, సురేష్‌రాజు, శ్రీనివాస్‌యాదవ్, మదన్మోహన్, ఆనంద్ రావు,లక్ష్మణ్ యాదవ్, నీరజ్,అరుణ్ కుమార్, జ్ఞానేశ్వర్,సంపత్ యాదవ్,రాజ్కుమార్ మరియు బీజేపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలి : ఎమ్మెల్యే



పూజలు చేస్తున్న ఎమ్మెల్యేలు శ్రీగణేష్, మల్లారెడ్డి తదితరులు

**కంటోన్మెంట్, అక్టోంబరు 3 ప్రభాతవార్త:** ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలని కంటోన్మెంట్ ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేష్, మేడ్చల్ ఎమ్మెల్యే సిహెచ్.మల్లారెడ్డి తెలిపారు. దసరా వేడుకలను పురస్కరించుకొని బోయిన్‌పల్లి ప్లే గ్రౌండ్‌లో యూత్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జమ్మి పూజా, రావణ దహన వేడుకలు వారు ముఖ్య అతిథులుగా హాజరై పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపనప్రతాప్, యూత్ ఫెడరేషన్ ఉపాధ్యక్షులు సామల రాఘవరెడ్డి, స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు మర్రి లక్ష్మారెడ్డి,ప్రధాన కార్యదర్శి ప్రభుకుమార్ గౌడ్,బిజెపి నాయకులు బానుక మల్లికార్జున్, బి.ఎన్.శ్రీనివాస్. కాంగ్రెస్ నేతలు చిర్రబోయిన సంతోష్ యాదవ్, మారుతీ గౌడ్, సదానంద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అర్చకులు జమ్మి వృక్షానికి పూజలు చేసి దసరా శుభాకాంక్షలు తెలిపారు.

## రెండు దశాబ్దాలుగా అన్నదానం

**యూసుఫ్‌గూడ, అక్టోబరు 3, ప్రభాతవార్త :** దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు ముగింపు సందర్భంగా అల్లాపూర్ డివిజన్ పరిధిలోని శ్రీ వివేకానంద్‌నగర్ కాలనీ రోడ్డు నంబర్ 7లో నల్లపోచమ్మ దేవాలయం వద్ద అమ్మవారి మండపంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. గత 20 సంవత్సరాలుగా ఈ ఆలయం వద్ద ప్రతి దసరా వేడుకలకు కుస్వాహా సమాజ్ హైదరాబాద్ అధ్యక్షులు జ్ఞాన్‌లాల్ కస్వాహ్ ద్రౌపతిదేవి కుటుంబసభ్యులు అన్నదానం నిర్వహిస్తూ వస్తున్నారని అదేవిధంగా బోనాల ఉత్సవాలకు వినాయక చవితి ఉత్సవాలకు దసరా ఉత్సవాలకు అన్నదానం చేయటం పరిపాటిగా నిర్వహిస్తున్నారు. నగరంలోని పలు దేవాలయాల్లో నిర్వహించటం జరుగుతుందని జ్ఞాన్‌లాల్ పేర్కొన్నారు.

## దసరా వేడుకల్లో కొంతం దీపిక

**కంటోన్మెంట్, అక్టోబర్ 3 ప్రభాతవార్త:** గురువారం మోండా డివిజన్‌లోని ఆదయ్యనగర్, సాంబమూర్తి నగర్, లోహియ నగర్, రెజిమెంటల్ బజార్, మారేడ్‌పల్లి పరిసర ప్రాంతాల్లో నిర్వహించిన దసరా వేడుకల్లో కార్పొరేటర్ కొంతం దీపిక పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, రాజ్యసభ సభ్యులు డాక్టర్ లక్ష్మణ్, మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్‌లను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.



దసరా వేడుకల్లో పూజలు చేస్తున్న కార్పొరేటర్ కొంతం దీపిక తదితరులు

# వాడవాడలా రావణ దహణకాండ

**సంజీవరెడ్డినగర్,అక్టోబర్ 3 ప్రభాతవార్త:** చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా విజయదశమి జరుపుకుంటారని మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. గురువారం దసరా సందర్భంగా సాయంత్రం సనత్ నగర్‌లోని హన్‌మాన్ దేవాలయంలో నిర్వంచిన వేడుకలకు ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు.ముందుగా జమ్మిచెట్టు శమిపూజ నిర్వహించారు. అనంతరం 10 తలల బారీ రావణుడి అవతారాన్ని ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ దశనం చేశారు. ఈకార్యక్రమంలో సనత్‌నగర్ కార్పొరేటర్ కొలను లక్ష్మి, డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు కొలను బాల్‌రెడ్డి, హన్‌మాన్ దేవాలయం ఈఓ సత్యనారాయణ, అర్చకులు రవిశర్మ, నాయకులు సురేశ్‌గౌడ్, ఖలీల్, రాజేశ్ ముదిరాజ్, కొలను భూపాల్‌రెడ్డి, సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

**అమీర్‌పేటలో ...**

అమీర్‌పేట డివిజన్‌లోని ధరంకరం రోడ్డులో గల మున్సిపల్ గ్రౌండ్‌లో గురువారం రాత్రి బాలాజీ రాజస్తాన్ మండలి ఆధ్వర్యంలో నిర్వహించిన విజయదశమి వేడుకలకు మాజీ మంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి రావణ దహనాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అమీర్‌పేట మాజీ కార్పోరేటర్ నామశేషుకుమారి, అమీర్‌పేట డివిజన్ మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి, నాయకులు ప్రవీణ్‌రెడ్డి, నిర్వాహకులు పీయూషుగుప్త, ఉత్తమ్‌కుమార్ సింగ్, రామ్ నివాస్ బన్సాల్, గులాబ్ సింగ్,కూతురు నర్సింహ, హరిసింగ్‌జాదవ్ తదితరుల పాల్గొన్నారు.

**కుత్బుల్లాపూర్ హెచ్‌ఎంటి గ్రౌండ్స్‌లో...**

**కుత్బుల్లాపూర్, అక్టోబరు 3 ప్రభాతవార్త :** విజయదశమి వేడుకలు నగర శివారు కుత్బుల్లాపూర్ పరిధిలో అత్యంతఘనంగా నిర్వహించారు. హిందూ ధర్మజాగరణ సమితి సంరక్షకులు, హెచ్‌ఎంటి దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో విజయదశమిని పురస్కరించుకుని హెచ్‌ఎంటి గ్రౌండ్స్‌లో నిర్వహించిన రావణదహణ కార్యక్రమానికి వేలాదిగా భక్తులువచ్చారు. నిర్వాహకులు పత్తి సతీష్ కుమార్, రామ్‌భాటీ, రవిందర్‌రెడ్డి, దుర్గారావు గుప్తాల నేతృత్వంలో నిర్వహించిన కార్యక్రమానికి చింతల్, షాపూర్ నగర్, జీడిమెట్ల, కుత్బుల్లాపూర్, గాజులరామారం తదితర ప్రాంతాలనుండి వేలాదిమంది భక్తులు పాల్గొన్నారు. జీడిమెట్ల సర్కిల్‌ఇన్‌స్పెక్టర్ గడ్డంమల్లేశ్ ముఖ్యఅతిథిగా పాల్గొని దసరా ఉత్సవాల ప్రత్యేకత, రావణ దహణాకాండను వివరించారు. కార్యక్రమంలో నిర్వాహకులు పత్తి సతీష్‌కుమార్, రామ్‌భాటీ, దుర్గారావుగుప్తా, రవిందర్‌రెడి, అతిథులు కూన రాఘవేందర్‌గౌడ్, మాజీ కార్పొ రేటర్ బట్ట పాలకృష్ణ, దేవాలయకమిటీ సభ్యులు శ్రీశైలం, సబ్ ఇన్‌స్పెక్టర్ నాయుడు, వాక్సన్ ఇంటర్ నేషనల్ స్కూల్ సంతోశ్, నవీందర్, రావుల రాజు, నార్లకంటి ప్రతాప్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



చిక్కడపల్లిలో రావణాసుర వధ నిర్వహించిన దృశ్యం



రావణ దహనలో పాల్గొన్న ఎమ్మెల్యే తలసాని,తదితరులు

**చిక్కడపల్లిలో...**

**చిక్కడపల్లి, అక్టోబరు 3 ప్రభాతవార్త:** దసరా రావణాసురని దహనం కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ నేత, ప్రముఖ సంఘసేవకుడు సాయికీర్త్(బాబ్జీ) ఆధ్వర్యంలో నిర్వహించారు. పెద్దసంఖ్యలో పాల్గొన్న యువకులు, స్థానికులు రావడంతో ఆ ప్రాంతమంతా హోరెత్తింది. ఈ కార్యక్రమంలో బిజెపి సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయకుమార్ పాల్గొన్నారు. చెడుపై మంచి తప్పక విజయం సాధించి తీరుతుందనడానికి ప్రతీక విజయదశమి అని సాయికీర్త్ అని అన్నారు. కార్యక్రమంలో నిర్వాహకులు బింగి సాయి కీర్త్, వినయ్,శివ ప్రసాద్,కె.సాయి తదితరులు పాల్గొన్నారు.

**కెపిహెచ్‌బి కాలనీలో...**

**కెపిహెచ్‌బి కాలనీ, అక్టోబరు 3, ప్రభాతవార్త :** కెపిహెచ్‌బి కాలనీ నాలుగవ ఫేజ్‌లోని వరసిద్ధివినాయక ఆలయంలో దశరా సందర్భంగా రావణ దహన కార్యక్రమం నిర్వహించారు. ముందుగా ఉత్సవ విగ్రహం పూరేగింపు, శమీ పూజ, ప్రసాద వితరణ జరిగింది. ఉత్సవ కమిటీ సభ్యులు కల్యాణ్ వర్మ అధ్వర్యము జరిగిన కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు శేఖరరెడ్డి, కోదండరా మయ్య తదితరులు పాల్గొన్నారు.



తుకారాంగేట్‌లో జరిగిన దసరా వేడుకల్లో ఎమ్మెల్యే శ్రీగణేష్ తదితరులు

## తుకారాంగేట్‌లో ఘనంగా దసరా వేడుకలు

**అడ్డగుట్ట, అక్టోంబరు 3 ప్రభాతవార్త:** తుకారాంగేట్ శ్రీపహాడి హన్‌మాన్ దేవాలయం వద్ద నిర్వహించిన దసరా వేడుకలు ఘనంగా జరిగాయి. ఆలయ చైర్మన్ లక్ష్మణ్‌ప్రసాద్ (లల్లూ), ఆలయ అభివృద్ధి పరిరక్షణ కమిటీ నక్క మధు, కాసుల సుదర్శన్‌రెడ్డిల ఆధ్వర్యంలో దసరా వేడుకలు అత్యంత వైభంగా జరిగాయి. ఈ వేడుకల్లో కంటోన్మెంట్ నియోజకవర్గం ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేష్, అడ్డగుట్ట డివిజన్ కార్పొరేటర్ లింగాని ప్రసన్న శ్రీనివాస్, బిఆర్ఎస్ యువనేత రామేశ్వర్‌గౌడ్, యూత్ కాంగ్రెస్ నేతలు సృజన్, ఆదం భరత్ పాల్గొన్నారు.

**గుడిమల్కాపూర్‌లో...**

**మెహిదీపట్నం, అక్టోబరు 3 ప్రభాతవార్త :** విజయదశమి వేడుకలు గుడిమల్కాపూర్ అన్నపూర్ణ దేవాలయం వద్ద అత్యంత వైభవంగా జరిగాయి. దేవాలయ ఫౌండర్ బండారి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో వేలాది మంది భక్తులు పాల్గొన్నారు. ఈసందర్భంగా మహిళలు బతుకమ్మ ఆటలు ఆడగా చిన్నారులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను అలరించాయి. అనంతరం జమ్మిచెట్టుకు ప్రత్యేక పూజలు నిర్వహించి రావణ దహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు రాములు, టిఆర్ఎస్ కార్వాన్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఠాకూర్ జీవన్ సింగ్, గుడిమల్కాపూర్ మాజీ కార్పొరేటర్ బంగారు ప్రకాష్, దేవాలయ సెక్రటరీ బండారి వెంకటేష్ ముదిరాజ్ వేలాదిమంది భక్తులు పాల్గొన్నారు.

## పెద్దమ్మ తల్లిని దర్శించుకున్న కవిత

**జూబ్లీహిల్స్ అక్టోబరు 03, ప్రభాతవార్త :** దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా జూబ్లీహిల్స్ పెద్దమ్మ తల్లిని గురువారం తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపక సభ్యులు పి.విష్ణువర్ధన్‌రెడ్డి ఆమెకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆలయంలోని అన్ని ప్రాంతాలను విష్ణు దగ్గరుండి చూపారు. ఉత్సవాల్లో భాగంగా చవరి రోజైన గురువారం పెద్దమ్మతల్లి నిజరూప దర్శనంలో భక్తులకు దర్శమిచ్చింది. భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తులు రాక నేపథ్యంలో జూబ్లీహిల్స్ పోలీసులు ప్రత్యేక బందోబస్తు చేపట్టారు.

## ఎమ్మెల్యే తలసానికి దసరా శుభాకాంక్షలు తెలిపిన పవన్

**అడ్డగుట్ట, అక్టోంబరు 3 ప్రభాతవార్త:** దసరా పర్వదినాన్ని పురస్కరించుకొని లష్కర్ జిల్లా సాధన సమితి అధ్యక్షులు గుర్రం పవన్ కుమార్ గౌడ్ శుక్రవారం మాజీ మంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్‌కు దసరా శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నాకులు మిట్టపల్లి బాబురావ్, శైలేందర్, బాల్ రాజ్ యాదవ్ తదితరుల పాల్గొన్నారు.



తలసాని శ్రీనివాస్‌యాదవ్‌కు దసరా శుభాకాంక్షలు తెలుపుతున్న గుర్రం పవన్

## ముగిసిన బ్రహ్మోత్సవాలు

**జూబ్లీహిల్స్ అక్టోబరు 3, ప్రభాతవార్త :** శ్రీనగర్ కాలనీలోని వెంకటేశ్వర స్వామి దేవాలయంలో వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల ముగింపు వేడుకలను కనుల పండుగగా నిర్వహించారు. శుక్రవారం ఏకాదశిని పురస్కరించుకుని ఉదయం 6గంటలకు స్వామివారి సుప్రభాతసేవ, మహాపూర్ణాహుతి, చక్రస్నానం, బలిహరణ, నివేదనతో పాటు పుష్పయాగం, ధ్వజారోహణం, స్వామివారి అశ్వవాహన సేవ నిర్వహించారు. ఉత్సవాలలో భాగంగా గురువారం శమీవృక్ష పూజ నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో ఎంపీ అంజన్ కుమార్ యాదవ్‌తోపాటు ఆలయ చైర్మన్ సిపిరి అర్జున్‌యాదవ్, పాలకమండలి సభ్యులు పాల్గొన్నారు. భక్తులు పెద్దసంఖ్యలో ఈ కార్యక్ర మాన్ని తిలకించేందుకు విచ్చేశారు. దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆలయంలోని భ్రమరాంబిక దేవి గురువారం రాజరాజేశ్వరి దేవిగా భక్తులకు దర్శనమిచ్చింది.

## ఇందిరానగర్‌లో రావణ దహనం

**జూబ్లీహిల్స్ అక్టోబరు 3, ప్రభాతవార్త :** దసరా పండుగను పురస్కరించుకుని ఖైరతాబాద్ నియోజకవర్గంలోని జూబ్లిహిల్స్ డివిజన్ ఇందిరా నగర్ రోడ్ నెంబర్ 2 కట్ట మైసమ్మ గ్రౌండ్‌లో గురువారం రాత్రి రావణ దహనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఖైరతాబాద్ డివిజన్ కార్పొరేటర్ పి.విజయరెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమంలో ఇందిరా నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు మోహన్ యాదవ్‌తో పాటు బస్తీ వాసులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## నేత్రపర్వంగా సాగిన అర్ధనారీశ్వరస్వామి అలంకారం

**చిక్కడపల్లి, అక్టోబరు 3 ప్రభాతవార్త:** చిక్కడపల్లి బాపూనగర్‌లోని బాపు సేవక్ సమాజ్, శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి ఆలయంలో జరుగుతున్న శరన్నవరాత్రోత్సవాలను పురస్కరించుకుని శివశ్రీ ఆనంద్‌స్వామి, శివశ్రీ ఈశ్వర్‌స్వామి ఆధ్వర్యంలో జరుగుతున్న అమ్మవారి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం అర్ధనారీశ్వరస్వామి ఆలంకారంతో భక్తులకు దర్శనమిచ్చారు. బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయ్ కుమార్, బిజెపి నేత జి.దామోదర్ పాల్గొన్నారు. ఆ జగన్మాత ఆశీస్సులతో సకల సుఖాలు ప్రతి ఒక్కరికీ కలగాలని ఆశిస్తున్నానని అన్నారు. ఉత్సవాలను పురస్కరించుకుని భక్తులకు తీర్థప్రసాద వితరణ కార్యక్రమం జరిగింది. కాగా గురువారం దసరా పండుగ సందర్భంగా శమీపూజ కార్యక్రమంతో పాటు రావణ దహనం కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో లలితాసహస్రనామ పారాయణ కుంకుమార్చన కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు

## లంగర్ హౌస్‌లో ఘనంగా దసరా ఉత్సవం

**మెహిదీపట్నం, అక్టోబరు 3, ప్రభాతవార్త :** స్వదేశీ వస్తువులను వాడాలని, భారతీయులందరూ సంఘటితంగా ఉండాలని ఆర్ఎస్ఎస్ ప్రాంత ప్రచారక్ లింగం శ్రీధర్ పిలుపునిచ్చారు. లంగర్‌హౌస్ శ్రీ రామచంద్రస్వామి దేవాలయం ముందు సంగం రామలీల మైదానం లో దసరా ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దసరా ఉత్సవాలను ఆలయ మఠాధిపతి రాహుల్ దాస్ బాబా ఆధ్వర్యంలో మంగళ శాసనాలతో మొదలైన సాంస్కృతిక కార్యక్రమం కొనసాగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని మాట్లాడుతూ హిందువుల జనాభాను పెంచాలని ప్రజలకు పిలుపునిచ్చారు. పర్యావరణాన్ని రక్షించి హిందూ ధర్మంపై జరుగుతున్న దాడులను సంఘటితంగా ఎదుర్కొనాలని విజయదశమి సందర్భంగా పేర్కొన్నారు. కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు డాక్టర్ లక్ష్మణ్, మాజీ రాజ్యసభ సభ్యులు రాపోలు ఆనంద్ భాస్కర్, మాజీ ఎమ్మెల్సీ పొంగులేటి సుధాకర్ రెడ్డి, ఏసిపి ఏసిపి సయ్యద్ ఫయాజ్, బద్దం మహిపాల్ రెడ్డి, జాతీయ కోఆర్డినేటర్ నూనె బాలరాజు, టిఆర్ఎస్ నాయకులు జీవన్ సింగ్, మిత్ర కృష్ణ, లంగర్ హౌస్ దసరా ఉత్సవ సమితి అధ్యక్షులు అల్వాల ఇంద్రసేనారెడ్డి, ప్రధాన కార్యదర్శి ఉప్పరి పాండు కుమార్, కోశాధికారి సుధీర్ యాదవ్ తో పాటు శేఖర్ రెడ్డి, గంజి రఘు నాథ్ తో పాటు పెద్ద ఎత్తున స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



లక్ష్మణ్‌కు మెమొంటోను అందజేస్తున్న ఉత్సవ సమితి సభ్యులు



గాయనీ గాయకులను సత్కరించిన దృశ్యం

## గాయనీగాయకులచే 'స్వర్ణకంకణ సంగీత విభావరి'

**చిక్కడపల్లి, అక్టోబరు 3 ప్రభాతవార్త:** శ్రీకృష్ణస్వరరాగప్రవంతి నిర్వహణలో ప్రముఖ గాయకుడు వైఎస్.రామకృష్ణ నిర్వహణలో శుక్రవారం స్వర్ణకంకణ బహుకరణలో చేయూతనందించిన గాయనీగాయకులకు 'స్వర్ణకంకణ సంగీత విభావరి' కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా స్వర్ణకంకణం అందుకున్న వంశీ సంస్థల అధినేత, కళాబ్రహ్మ డాక్టర్ వంశీ రామరాజు గాయనీ గాయకులు బాలకామేశ్వరరావు, వినోద్‌బాబు, వైఎస్.రామకృష్ణ, శివరామకృష్ణ, పిఎస్‌పి.కాశ్యప్, రాంకుమార్, గంటి రామకృష్ణ, రవీంద్రనాథ్ ఆచార్య, రామోజీ, ఎం.వి.రమణమూర్తి, గోపికృష్ణ, దాసరి శ్రీహరి, డి.సురేఖామూర్తి, శ్రీదేవి, గీతాంజలి, నాగేశ్వరి, మధురవీణ, సుధామయి, గంటి శైలజ, స్వరకళ్యాణి, రాధారాణి, యోగిత, సుమశ్రీ, సాయి పావనీ తదితరులను సత్కరించారు. అంతకుముందు గాయనీ గాయకులు పాడిన పాటలు అందరిని అలరించింది. కార్యక్రమంలో ప్రత్యేక అతిథిగా వంశీసంస్థల మేనేజింగ్ ట్రస్టీ శైలజ సుంకరపల్లి, ఎన్.లలిత, బహుముఖ ప్రజ్ఞాధురీణ మధురవీణ, వై.సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమానికి వ్యాఖ్యాతగా సుధామయి వ్యవహరించారు. తనకు స్వర్ణకంకణ అందించడానికి అయిన ఖర్చును వంశీ రామరాజు వయోవృద్ధుల ఆశ్రమానికి డొనేట్ చేస్తున్నట్లు ప్రకటించారు.

## పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం అందజేయడం అభినందనీయం

**యూసుఫ్‌గూడ, అక్టోబరు 3, ప్రభాతవార్త :** పేద విద్యార్థులకు ఉన్నత చదువుల కోసం ఆర్థిక సహాయాన్ని సేవాభారతి చారటబుల్ ట్రస్ట్ అందివ్వడం అభినందనీయమని రాధికా చారిటబుల్ ట్రస్ట్ చైర్‌పర్సన్ టంగుటూరు రాధికారెడ్డి అన్నారు. సేవాభారతి పబ్లిక్ చారిటబుల్ ట్రస్ట్ 19వ వార్షికోత్సవ వేడుకలు మోతీనగర్ శంకర మఠంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో రాధికా చారిటబుల్ ట్రస్ట్ చైర్‌పర్సన్ రాధికా రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 19 సంవత్సరాల నుంచి విద్యా, వైద్యం, ఉపాధి లక్ష్యంగా పనిచేస్తున్న సేవా భారతి చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులు ఎంతో ఆదర్శమని అన్నారు. ఈ కార్యక్రమంలో సుమన్ టీవీ డైరెక్టర్ నిఖిల్, ఎమ్‌సీ హెచ్‌ఎస్ అధ్యక్షుడు డాక్టర్ ఎస్వీ ప్రసాద్, సేవా భారతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బి.సీతా రామయ్య, వైస్ చైర్మన్ బైరెడ్డి సూర్యనారాయణరెడ్డి, కోశాధికారి నాగేశ్వర రావు, ట్రస్టీలు సీఎస్ఆర్ మూర్తి, పీఎస్ మూర్తి, జి.ఉమామహేశ్వర్లు, రవీంద్రనాథ్ ఠాగూర్ తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలి : పెద్దాల

**కంటోన్మెంట్, అక్టోంబరు 3 ప్రభాతవార్త:** జాతిపిత మహాత్మగాంధీ ఆశయాలను ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలని కాంగ్రెస్ నేత పెద్దాల నర్సింహ తెలిపారు. గాంధీ జయంతిని పురస్కరించుకొని 5వ వార్డులోని గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సత్యనారాయణ, మాధవ్, క్రిష్ణ, నాగరాజు, పాల్గొన్నారు.



5వ వార్డు గాంధీ నగర్‌లో జాతిపితకు నివాళులర్పిస్తున్న పెద్దాల నర్సింహా

# పాలస్తీనాకు మద్దతుగా కార్మికుల నిరసనలు

**సైఫాబాద్, అక్టోబరు 3 ప్రభాతవార్త:** ప్రపంచ కార్మిక సంఘాల సమాఖ్య 80వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని అమెరికా, ఇజ్రాయిల్‌ల కుట్రలకు వ్యతిరేకంగా పాలస్తీనాకు మద్దతుగా పలు కార్మిక సంఘాలు శుక్రవారం నారాయణగూడ చౌరస్తాలో నిరసన ప్రదర్శనలు నిర్వహించాయి. ఎఐటియుసి, సిఐటియు, ఎఐయుటియుసి సంఘాల ఆధ్వర్యం లో ఈ నిరసన ప్రదర్శనలో ఆనేక మంది కార్మి కులు పెద్దఎత్తున పాల్గొని నిరసన ప్రదర్శన చేప ట్టారు. సమాఖ్య ఇచ్చిన నేటినుంచి 5వ తేదీ వరకు కార్మికులు ప్రపంచ వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టాలన్న పిలుపు మేరకు కార్మిక సంఘాలు ఈ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించాయి. ఈ సంద ర్భంగా ఎఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.బాల్‌రాజ్, సిఐటియు రాష్ట్ర కార్యదర్శి పాలడగు భాస్కర్ మాట్లాడుతూ దేశంలో ప్రధాని నరేంద్ర మోదీ ఏ విధంగా కార్మిక విధానాలు అవలంభిస్తున్నారో పాలస్తీనాపై అమెరికా అండదండలతో ఇజ్రాయిల్ దేశం దురాగతాలు రోజు, రోజుకు పెరిగిపోతున్నాయని ఆరోపించారు. కార్మిక వర్గాన్ని, ప్రజలను బానిసలుగా మార్చుతూ ఆనేక వేధింపు లకు, ఇబ్బందులకు పాల్పడటాన్ని వారు తీవ్రంగా ఖండించారు. ఇజ్రాయిల్ పాలస్తీనాలోని గాజా నగరాన్ని స్వాదీనం చేసుకుని పౌరుల ప్రాథమిక హక్కులను కాలరాస్తూ ప్రజలను కట్టు




నారాయణగూడ చౌరస్తాలో నిరసన ప్రదర్శన నిర్వహిస్తున్న కార్మిక సంఘాలు

బానిసలుగా మార్చడం దారుణమని వారు మండిపడ్డారు. అమెరికా, ఇజ్రాయేలు సైన్యం ఇప్పటికే 2 లక్షల 65 వేలమందిని క్రూరంగా హింసించి హత్యచేసిందని, ఆదేవిధంగా లక్షా 50వేల మంది కాళ్ళు, చేతులు విరిచి క్షతగ్రాతులుగా చేసిందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. పాలస్తీనా విషయంలో ప్రపంచ కార్మిక సంఘాల సమాఖ్యకి సంఘీభావం తెలుపుతూ ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రజాస్వామిక వాదులు, కార్మిక సంఘాలు పెద్ద ఎత్తున నిరసనలు తెలుపుతూ అమెరికా, ఇజ్రాయేలు దేశాలకు తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఇజ్రాయిల్ గాజా నగరాన్ని, పాలస్తీనా భూభాగాన్ని స్వాదీనం హస్తగ తం చేసుకుని ఖనిజ సంపదను దోచుకునేందుకు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సహకారంతో దాడులు చేస్తూ పాలస్తీనా దేశాన్ని నామరూపాలు లేకుండా చేస్తామని అమెరికా హెచ్చరిక చేయడం దారుణమ న్నారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి సీనియర్ నాయకుడు వి.ఎస్.బోస్, రాష్ట్ర అధ్యక్షుడు ఎం.డి. యూసఫ్, ఉప ప్రధాన కార్యదర్శి ఎం. నర్సింహా, నాయకులు బి.వెంకటేశం, నందూరి కరుణకుమారి, సిఐటియు నాయకులు జె.వెంకటేష్, ఈశ్వరరావు, ఎం.ఎస్.రెడ్డి, పాలడగు సుధాకర్ పాల్గొన్నారు.

IN THE COURT OF HON'BLE PRL. JUNIOR CIVIL JUDGE: MEDCHAL MALKAJGIRI DISTRICT AT : LB NAGAR
O.S. No. 1162 OF 2025
BETWEEN:
**Chundupalli Venkat Maruthi Rao & others** ...Plaintiffs
AND
**The Thasildar Medipally Mandal, & Another** ...Defendants
To
All Concerned
**(Defendant No.2)**
Take notice that the plaintiffs who are sons, herein have filed the above suit for Declaration to declare the Plaintiffs as legal heirs and successors of late **Smt Chundupalli Venkata Soroja @ CV Soroja and Late CV Naghabhushana Rao**
That, the above case is posted on **10-10-2025** for objections if any. As such if any person or persons have any objection then they may approach the Hon'ble court and put forth their objection if any on the above referred date **at 10:30 A.M,** before the Hon'ble court failing which order will be passed basing on the available record.
(BY THE ORDER OF THE COURT)
**RAJESH KSHIRSAGAR**
**SAI SHAKTHI RAO**
**S. ANVESH**
**ADVOCATES**
Flat No.209, Sylvan Shelter Apartments, Gaddiyanaram, Mythrinagar, Dilsukhnagar, Hyderabad.

IN THE COURT OF THE HON'BLE XI JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT AT: SECUNDERABAD
O. S. NO. 815 OF 2025
Between: -
1. **Smt. Indoori Siva Lakshmi,** W/o. Late. Indoori Ravinder @ Ravinder Indoori, Aged 64 years, Occ: House hold,
2. **Sri. Indoori Bharath,** S/o. Late. Indoori Ravinder @ Ravinder Indoori, Aged 39 years, Occ: Pvt Employee,
3. **Smt. Indoori Sumithra Devi,** D/o. Late. Indoori Ravinder @ Ravinder Indoori, Aged 37 years, Occ: House wife,
All are Resident of H.No.11-2-471/1, Namala gundu, Beside Sevenhills Sadan, Seethafal Mandi, Secunderabad ...Plaintiffs
AND
1. **The Tahsildar,** Musheerabad Mandal, Musheerabad, Hyderabad.
2. **All Concerned** ...Defendants
Please take notice that the above-named Plaintiffs filed a suit for seeking declaration of legal heir to declare them as only legal heirs of Late. Sri. Ravinder Indoori @ Indoori Ravinder who died on **27-09-2024.** The above mater is posted to **27-10-2025** for your appearance before the above said Court at **10.30 A.M** hence, if anybody having objection for the same you are hereby directed to appear in person or through an advocate before the above said court on the above-mentioned date, failing which the matter will be decided in Exparte.
(BY ORDER OF THE HON'BLE COURT)
**Sd/- RAMBABU. T**
**Advocate for Plaintiffs,**
**Off:** H.No.11-2-471/2, Seven hills Sadan, Seethafalmandi, Secunderabad-500061,
**Mobile No. 7702728777**

## మహాత్మా గాంధీ ఆశయ సాధనకు యువత కృషి చేయాలి



**మల్కాజిగిరి అక్టోబర్ 3,ప్రభాతవార్త :**
జాతిపిత మహాత్మా గాంధీ ఆశయ సాధనకు యువత కృషి చేయాలని గౌతంనగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రామ యాదవ్ తెలిపారు. మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని ఈస్ట్ ఇందిరా నెహ్రూ నగర్ లో గల గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళుల ర్పించారు ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాల్సిన అవసరం ఉందన్నారు ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మేకల రాము యాదవ్ పార్టీ నేతలు కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

### హరిహరా క్షేత్రంలో ఘనంగా విజయదశమి వేడుకలు


శమీ పూజా కార్యక్రమాలను నిర్వహిస్తున్న భక్తులు, చిత్రంలో అర్చకులు మంగళగిరి శ్రీనివాసచార్యులు, కాసుల చంద్రశేఖర శర్మ తదితరులు

**మలక్ పేట , అక్టోబర్ 3, ప్రభాతవార్త:**
మలక్ పేట పల్టాన్ లోని శ్రీ హరిహర క్షేత్రం శ్రీ మైసమ్మ దేవాలయంలో శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గురువారం విజయదశమి పర్వదినం సందర్భంగా శమీ పూజ తదితర ప్రత్యేక, పూజ కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయం ట్రస్ట్ చైర్మన్ సూగూరు రమేష్, ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ మార్తాండ రావు, ఆలయ అర్చకులు మంగళగిరి శ్రీనివాసచార్యులు, కాసుల చంద్రశేఖర శర్మ, సభ్యులు సరాపు శ్రీహరి, రేణు అగర్వాల్, పారిజాత రెడ్డి, వనం సత్యేందర్, శెట్టి విజయ కుమార్, రొడ్డ రమేష్, హైదరాబాద్ నగర వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ దుగ్గ జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

### పండుగలు మతసామరస్యాన్ని ప్రతిబింబిస్తాయి : వేమూరి రామ్ కోటేశ్వరరావు


అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న నిర్వాహకులు వేమూరి రామ్ కోటేశ్వరరావు, మదన్మోహన్ రెడ్డి తదితరులు

**మలక్ పేట , అక్టోబర్ 3, ప్రభాతవార్త:**
పండుగలు మతసామరస్యాన్ని ప్రతిబింబిస్తాయని బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రామ్ కోటేశ్వరరావు పేర్కొన్నారు. మలక్ పేట మున్సిపల్ కాలనీలోని సాయిబాబా దేవాలయంలో రామ్ కోటేశ్వర రావు ఆధ్వర్యంలో అమ్మవారి శరన్నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించడంతోపాటు గురువారం విజయదశమి పర్వదినం సందర్భంగా పలు ప్రత్యేక పూజా కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించి రావణ దహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించు కుని ప్రతి రోజు ఒక్కొక్క అలంకారంతో అమ్మవారిని అలంకరించడం జరిగిందని వివరించారు. ఈ కార్యక్రమంలో చెగిరెడ్డి మదన్మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలి : శంకర్ ముదిరాజ్


విజయదశమి సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న పి.టి శంకర్ ముదిరాజ్, శ్రీధర్ ముదిరాజ్, నరేందర్ ముదిరాజ్ తదితరులు

**మలక్ పేట ,అక్టోబర్ 3 , ప్రభాతవార్త:** మలక్ పేట శ్రీ పోచమ్మ దేవాలయంలో తులసి శ్రీధర్ ముదిరాజ్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన అమ్మవారి విగ్రహం వద్ద శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోచమ్మ దేవాలయం ప్రతినిధి, విగ్రహ దాత పిటి శంకర్ ముదిరాజ్ మాట్లాడుతూ ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో ప్రశాంతంగా జరుపుకోవాలని పేర్కొన్నారు. ప్రతిరోజు గణపతి పూజ, నవగ్రహ పూజ అమ్మవారికి ప్రత్యేక పూజలు చాముండి హోమములను నిర్వహించడంతోపాటు అన్నదాన కార్యక్రమములను నిర్వహించడం జరిగిందని వివరించారు. ఈ పూజా కార్యక్రమంలో నరేందర్ ముదిరాజ్, సిందం చందు, టిన్ను సింగ్, రాజేష్, సత్యనారాయణ, రజినీకాంత్, కిషోర్, వినయ్ కుమార్, పునీత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.


మలక్ పేట్‌లో ఏర్పాటు చేసిన అమ్మవారి విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న గ్రేటర్ హైదరాబాద్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు బాబు శ్రీనివాస్, ఓబీసీ సెల్ వైస్ చైర్మన్ చౌకి రవికుమార్ తదితరులు

# ఘనంగా ఓల్డ్ నేరెడ్‌మెట్‌లో 49వ రావణ మేళా

## -కళాభారతి కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు



**నేరెడ్‌మెట్ అక్టోబర్ 3 (ప్రభాతవార్త):**
ఓల్డ్ నేరేడ్మెట్‌లోని స్థానిక డైట్ మైదానంలో శ్రీకళా భారతి కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 49వ రావణమేళా ఘనంగా జరిగింది. దసరా పండుగ శోభను మరింత అందంగా మార్చిన ఈ వేడుకలో వేలాది మంది భక్తులు, స్థానిక ప్రజలు పాల్గొని సంబరాలు చేసుకున్నా రు.ఈ కార్యక్రమానికి సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ ముఖ్య అతిథిగా హాజరై, దుష్ట శిక్షణ, శిష్ట రక్షణకు ప్రతీక ఈ రావణమేళ అని అన్నారు. దసరా నవరాత్రుల సందర్భంగా ప్రతి ఒక్కరి జీవితంలో ధర్మం, న్యాయం, సత్యం విజయాలు సాధించాలనే సంకల్పంతో ఉత్సవాలను జరుపుకోవాలి" అని పేర్కొన్నారు. అసోసి యేషన్ అధ్యక్షుడు కటికెల నరేష్ ఆధ్వర్యంలో ఏర్పాటైన ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు రాజ్య లక్ష్మి, శ్రవణ్, మండల రాధాకృష్ణ, పిట్ల శ్రీనివాస్, ఎం.వి. ఆర్.శర్మ, గడప దేవేందర్, ఆలూరే ఈశ్వర ప్రసాద్, సానాది శంకర్, పి.ఎస్.శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి, జక్కుల కిరణ్‌తో పాటు పలువురు గౌరవ అతిథులు పాల్గొన్నారు.సాంస్కృతిక కార్యక్రమాలు అంగరంగ వైభవంగా సాగి ప్రజలను ఆకట్టుకున్నాయి. రంగురంగుల వేదికపై బాలల నృత్యా లు, జానపద కళారూపాలు, నాటికలు, పాటలు సందడి చేశాయి. చివరిగా రావణాసురుని సంహారం కార్యక్రమాన్ని తిలకించడానికి వేలాది మంది ప్రజలు తరలివచ్చి ఆనందం వ్యక్తం చేశారు.కుటుంబ సభ్యులతో హాజరైన ప్రజలు సంహారాన్ని వీక్షిస్తూ సంబరాలు చేసుకున్నారు. "దసరా పండుగ సందర్భంలో ఇలాంటి ఉత్సవాలు మాకు ఎంతో ఉత్సాహాన్ని కలిగిస్తాయి" అని స్థానికులు ఆనందం వ్యక్తం చేశారు.అసోసియేషన్ తరఫున ఎడ్ల లక్ష్మీపతి, సంతోష్, జగదీష్, నందు, రాజు, వినోద్, రాకేష్, సామల జైశం కర్, సుశీల్, శివప్రసాద్, శ్రవణ్ తదితరులు కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఉప్పల్ సర్కిల్‌లో అంగరంగ వైభవంగా దసరా సంబరాలు


మున్సిపల్ స్టేడియంలో జరిగిన దసరా ఉత్సవాల్లో పాల్గొన్న పిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్, మందముల పరమేశ్వర్‌రెడ్డి తదితరులు


రామంతాపూర్‌లో జరిగిన రావణ దహన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ తదితరులు


చిలుకానగర్‌లో జరిగిన దసరా ఉత్సవాల్లో పాల్గొన్న బిజెపి నేత గోనె శ్రీకాంత్ ముదిరాజ్, ఉత్సవ సమితి నేతలు


వెంకట్‌రెడ్డి నగర్‌లో రావణ దహనం కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నేత అకారపు అరుణ్ పటేల్ తదితరులు

**ఉప్పల్, అక్టోబరు 3 ప్రభాతవార్త :**
ఉప్పల్ సర్కిల్ పరిధిలోని పలు ప్రాంతాల్లో దసరా సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఉప్పల్ సర్కిల్ పరిధిలోని ఉప్పల్, రామంతాపూర్, హబ్సిగూడ, చిలుకానగర్ తదితర ప్రాంతాల్లో దసరా పండుగ సందర్భంగా రావణ దహనం కార్యక్రమాలు నిర్వహించారు. ఉప్పల్ మున్సిపల్ స్టేడియంలో దసరా ఉత్సవ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మందుముల పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో టిపిసిసి అధ్యక్షుడు బి. మహేష్ కుమార్ గౌడ్, కార్పొరేటర్లు మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి, భూపతి రెడ్డి నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జమ్మి పూజ,రావణ దహనం తదితర కార్యక్రమాలు అతిథుల చేతుల మీదుగా ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్ మాట్లాడుతూ చెడుపై మంచి సాధించే విజయమే దసరా పండుగ అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజలు వివిధ సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి గతంలో ఇక్కడి నుంచే ఎంపిగా పనిచేశారని, ఇక్కడి సమస్యలపై పూర్తి అవగాహన ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ పట్టణ పెద్దలు దుబ్బ నరసింహారెడ్డి, కందికంటి అశోక్ కుమార్ గౌడ్, సల్ల రాజిరెడ్డి, పాశికంటి నాగరాజు, బజార్ జగన్నాథ్ గౌడ్, బాకారం లక్ష్మణ్, బోపనపల్లి సుధాకర్ రెడ్డి, చెన్ రెడ్డి రఘుపతి రెడ్డి, తెల్కల మోహన్ రెడ్డి, ఈగ అంజయ్య, బొమ్మగోని దాస్ గౌడ్, లింగంపల్లి రామకృష్ణ, బజారు రామరాజ్ గౌడ్, బజారు పాండు,పూజాల ప్రభాకర్, మేకల రామ కృష్ణ రెడ్డి, బూసం రఘునాథ్ రెడ్డి, ఈగ సంతోష్ ముదిరాజ్ సల్ల ప్రభాకర్ రెడ్డి, ఆగం రెడ్డి,గొరిగె ఐలయ్య, దేవి రెడ్డి, మంద మురళి కృష్ణారెడ్డి, గొరిగె నాగేష్, వర్కల మదన్, సుంకు శేఖర్ రెడ్డి పలువురు ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

**రామంతాపూర్‌లో..**
రామంతాపూర్‌లో దసరా ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. రామంతాపూర్ దసరా ఉత్సవ కమిటీ అధ్యక్షులు వల్లపు జగన్ యాదవ్, చైర్మన్ బుర్ర రాజేశ్వర్, వైస్ చైర్మన్ ముత్తినేని జగదీష్, ప్రధాన కార్యదర్శి తాళ్ల బాలకృష్ణ గౌడ్ తదితరుల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ దసరా పండుగ సందర్భంగా ప్రజలు ఆనందోత్సవాలతో ఉత్సవాలు చేసుకుంటున్నారని, చెడుపై మంచి సాధించే విజయం దసరా పండుగ అన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ సమితి నేతలు వెంపటి శ్రీనివాస్, రేవు నరసింహా, బొడ్డు రవీందర్, పోరెడ్డి మహేశ్వర్ రెడ్డి, కొంపల్లి ఉపేందర్, బొడ్డుపల్లి ముత్యం, ఉపేందర్ యాదవ్, పి. శైలేందర్, దర్శనాల సుధాకర్, కల్మకల లింగం, బద్రీనాథ్, ఎం. ప్రభాకర్ రెడ్డి, తాళ్ల మంగ, భాగ్య తదితరులు పాల్గొన్నారు.

**చిలుకానగర్‌లో....**
చిల్కానగర్ ఘనంగా దసరా ఉత్సవాలు వైభవంగా నిర్వహించారు. చిలుకానగర్ చౌరస్తాలో దసరా ఉత్సవ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు గోనె శ్రీకాంత్ ఆధ్వర్యంలో రావణ దహన కాండ ,జమ్మి పూజ తదితర కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో గోనె శ్రీకాంత్ మాట్లాడుతూ దసరా ఉత్సవ సమితి స్థాపించి పది సంవత్సరాలు పూర్తి అవుతుందని, ప్రతి సంవత్సరం పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేస్తున్నామని తెలిపారు. శ్రీరాముడి ఊరేగింపు, జమ్మి పూజ, ఆడపడుచుల ఆటపాటల మధ్యలో రంగు రంగుల బాణాసంచా వెలుగులతో ఎంతో ఘనంగా దసరా ఉత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిల్కానగర్ కాంటెస్టడ్ కార్పొరేటర్ గోనె శైలజ, గోనె శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం దసరా ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తూ ప్రజలందరినీ ఒకచోట చేసి అందరం కలిసికట్టుగా సంఘటితంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గోనె అంజయ్య ముదిరాజ్, బూర్గుల రమేష్ గౌడ్, దాసరి కృష్ణ, అంబటి జగదీష్ ముదిరాజ్, కొంపల్లి రవీందర్, బాలరాజు ముదిరాజ్, గంగిరెడ్డి గోపాల్ రెడ్డి, ముక్కాలు రామ కృష్ణ, చాతరాసి సిద్ధిరాజు, ఆడెపు అంజయ్య, కొంపల్లి రవీందర్, దాసరి సిద్దయ్య, జిన్నా లక్ష్మి నారాయణ, పైడిపాల సాయిలు, రామచంద్రర్, పారుపాటి రాం రెడ్డి, కావాలి నర్సింహ్మా, గుర్రాల మల్లేష్, బొమ్మ రమేష్, సిక్కరి కృష్ణ ముదిరాజ్, అశోక్ చారి, తన్నీరు కొండల్ రావు, కంచర్ల అరవింద్ రెడ్డి, సంఘీ స్వామి యాదవ్, ఎక్కలదేవి నర్సింహ్మలు, గుర్రాల భీమ్మయ్య, తౌటి కృష్ణ ముదిరాజ్, కుమ్మరి దశరథ్జ, శ్రీనివాస్ యాదవ్, కేశవులు, నలవేలి రఘు, చెక్క శ్రీను, మహేందర్, రాజు, జైదు రమేష్ మాధవేని మమత, దొంతి ప్రభావతి, దసరా ఉత్సవ సమితి సభ్యులు ఎం. శ్రీనివాస్, దప్పు దత్తసాయి, వెంకటేష్ యాదవ్, దివిటి రామరాజ్, ఉపేందర్ రెడ్డి, జి.పరశురామ్, ఇంద్రరాల రమేష్, ఆకుల రుషికేశ్, సునీల్ నాయక్, శివ కుమార్, శివనందు, తమ్మల సాయి, రాచకొండ శివకుమార్, శ్రీకాంత్ చారి, సబ్బని సత్యనారాయణ, జేమ్స్, సాధు గౌడ్, ఆడెపు భాను,చల్లా నివాస్, బాలు, దప్పు కిరణ్,అనిల్, చింతపండు సురేష్, శ్రీపాల్ తదితరులు పాల్గొన్నారు.

**వెంకట్‌రెడ్డినగర్‌లో....**
రామంతాపూర్ వెంకట్‌రెడ్డి నగర్‌లో హబ్సిగూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత అకారపు అరుణ్ పటేల్ ఆధ్వర్యంలో దసరా పండుగ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పలువురు స్థానికులు పాల్గొని రావణ దహన కాండ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మహిళలకు గాజులు, బొట్టు తదితర వస్తువులు అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో అరుణ్ పటేల్ మాట్లాడుతూ దసరా నవరాత్రి సందర్భంగా ప్రతి ఏటా ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. అనంతరం పాల పిట్ట దర్శనం, జమ్మి చెట్టు పూజ, రావణ దహన కాండ తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు గ్రామ పెద్దలు, పాల్గొన్నారు..

## ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి బిఆర్ఎస్ నేతల సత్కారం


ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని కలిసి సత్కరిస్తున్న బిఆర్ఎస్ పార్టీ నేత పిల్లి నాగరాజు తదితరులు

**ఉప్పల్, అక్టోబరు 3 ప్రభాతవార్త :** ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని శుక్రవారం ఉప్పల్ డివిజన్‌కు చెందిన పలువురు బిఆర్ఎస్ పార్టీ నేతలు కలిసి సత్కరించారు. దసరా నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఉప్పల్ డివిజన్ బిఆర్ఎస్ సీనియర్ నేత పిల్లి నాగరాజు ఆధ్వర్యంలో పార్టీ నేతలు ఏమాండ్ల రాంరెడ్డి తదితరులు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డిని కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఉప్పల్‌లో దసరా నవరాత్రి సందర్భంగా వివిధ ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. డివిజన్ పరిధిలో పండుగ వేడుకలకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు బిఆర్ఎస్ పార్టీ నేతలు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌కు కార్పొరేటర్ల స్వాగతం


కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌కు స్వాగతం పలుకుతున్న కార్పొరేటర్లు కక్కిరేణి చేతన, శ్రీవాణి తదితరులు

**రామంతాపూర్, అక్టోబరు 3 ప్రభాతవార్త :** నగరంలో జరుగుతున్న జీటో (జైన్ ఇంటర్నేషనల్ ట్రేడ్ ఆర్గనైజేషన్) కనెక్ట్ - 2025 సదస్సులో పాల్గొనేందుకు హైదరాబాద్‌కు వచ్చిన కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాదసింగ్‌ను రామంతాపూర్,హబ్సిగూడకు చెందిన బిజెపి కార్పొరేటర్లు ఘనంగా స్వాగతం పలికారు. హబ్సిగూడ డివిజన్ కార్పొరేటర్ కక్కిరేణి చేతన, రామంతాపూర్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి తదితరులు కేంద్ర మంత్రికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు, ఎంపి ఈటల రాజేందర్‌తో కలిసి వారు స్వాగతం పలికారు. బేగంపేట విమానాశ్రయంలో జరిగిన కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజ్‌నాథ్‌సింగ్‌తో పలు అంశాలపై చర్చించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు బిజెపి నేతలు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో శ్రీమహాలక్ష్మి హోమం

**ఎల్.బి.నగర్, అక్టోబర్ 3 ప్రభాతవార్త:**
శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా చైతన్యపురి డివిజన్ ఫణిగిరికాలనీలోని శ్రీలక్ష్మీనారాయణ పీఠం ప్రాంగణంలో అమ్మవారి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గురుమాతా శ్రీదివ్య రమణ చక్రవర్తుల ప్రత్యక్ష పర్యవేక్షణలో అమ్మవారి పూజా కార్యక్రమాలు జరిగాయి. ఉత్సవాలలో భాగంగా సహస్ర తామరపూలతో శ్రీమహాలక్ష్మి హోమం వేదబ్రాహ్మణుల మంత్రోచ్ఛరణ మధ్య భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శ్రీమహాలక్ష్మి హోమం తిలకించడానికి భక్తులు పెద్దఎత్తున తరలివచ్చారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ బొగ్గారావు దయానంద్‌గుప్తా, హమ్ ఏక పార్టీ జాతీయ అధ్యక్షుడు బోనాల శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్ జిన్నారం విట్టల్‌రెడ్డి, ట్రస్ట్ డైరెక్టర్ సిహెచ్. వెంకటరమణాచార్య, శివానంద్ అగర్వాల్, చంద్రశేఖరరావు, హిమారెడ్డి, డాక్టర్ శివప్రసాద్, ట్రస్ట్ సలహాదారులు మల్లేష్‌యాదవ్ సిఏ.కొండల్‌రెడ్డి పాల్గొన్నారు.

### ప్రత్యంగిరామ్మ దయ అందరిపై ఉండాలి:రామచందర్రావు

**ఎల్.బి.నగర్, అక్టోబర్ 3 ప్రభాతవార్త:** అమ్మవారి దీవెనలు అందరిపై ఉండాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్రావు పేర్కొన్నారు. దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా విజయదశమి సందర్భంగా ఆర్కేపురం డివిజన్లోని శ్రీప్రత్యంగిరా పరమేశ్వరి దేవాలయంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రామచంద్ర రావు, మహేశ్వరం నియోజకవర్గం బిజెపి కన్వీనర్ వీరన్నగారి ధీరజ్ రెడ్డి, కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ నాయకోటి పవన్ కుమార్ హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీర్వచనం తీసుకున్నారు. ఈ సందర్భంగా దేవాలయం నిర్వాహకుడు మునిపల్లి శ్రీనివాసరావు వారిని శాలువాతో సత్కరించి అమ్మవారి చిత్రపటాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యంగిరి పరమేశ్వరి మందిరాన్ని దర్శించుకోవడం చాలా ఆనందంగా ఉందని, విచ్చేసిన భక్తులకు, కార్యకర్తలకు, నాయకులకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట డివిజన్ బిజెపి నాయకులు సుందర్ నారాయణ, కొత్త తిరుమల్, గట్టు మహేష్ కుమార్, తోట మహేందర్ యాదవ్, శరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శమూర్తి వీర్ సవర్కర్:ఎంపీ ఈటెల

**ఎల్.బి.నగర్, అక్టోబర్ 3 ప్రభాతవార్త:**
ఆదర్శమూర్తి వీర్ సవర్కర్ అడుగుజాడల్లో నేటి యువత నడవాలని మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ పేర్కొన్నారు.వీర్ సావర్కర్ యువజన మంచ్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం దసరా సందర్భంగా నిర్వహించే రావణదహన మహోత్సవము గురువారం సాయంత్రం గడ్డిఅన్నారం డివిజన్ వివేకానందనగర్ చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ మహావీరుల అడుగుజాడల్లో మనమందరం నడవాలన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పవిత్రమైన గోపూజ, ధ్వజారోహణ, శమీపూజ, అనంతరం మహత్తరమైన రావణ దహనం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాకారులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించగా ఆహుతులను అలరింపజేశాయి. ఈ ఉత్సవము ఆధ్యాత్మిక ఆనందాన్నీ, సాంస్కృతిక విలువలనూ, సామూహిక ఐక్యతని అందించే అపూర్వమైన వేడుక అని గడ్డి అన్నారం డివిజన్ కార్పొరేటర్ బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యాలయం ఇన్చార్జి దాసరి మల్లేష్, జిల్లా బిజెపి నాయకుడు ఆనంద్, గడ్డిఅన్నారం డివిజన్ బిజెపి అధ్యక్షుడు దాసరి జయప్రకాష్ బిజెపి, ఆర్ఎస్ఎస్, వీహెచ్పీ నాయకులు పాల్గొన్నారు.

### మహేశ్వరం ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్‌లో దసరా శుభాకాంక్షల సందడి

#### సబితారెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపిన నాయకులు


సబితారెడ్డికి విజయ దశమి శుభాకాంక్షలు తెలుపుతున్న అల్మాస్‌గూడ మాజీ పోలీస్ పటేల్, పోచమ్మ టెంపుల్ చైర్మన్ చప్పిడి సంతోష్‌రెడ్డి: చిత్రంలో రామిడి రాంరెడ్డి, రామిడి బుచ్చిరెడ్డి, కుంచె నాగేందర్‌గౌడ్ తదితరులు

**సరూర్‌నగర్, అక్టోబర్ 3 ప్రభాతవార్త:** మహేశ్వరం నియోజకవర్గ ఎమ్మెల్యే, మాజీ మంత్రి పట్లోళ్ళ సబితా ఇంద్రారెడ్డి క్యాంపు కార్యాలయంలో విజయ దశమి శుభాకాంక్షల సందడి నెలకొంది. నియోజకవర్గంలోని బడంగ్‌పేట్, మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్లు, జల్‌పల్లి, తుక్కుగూడ మున్సిపాలిటీలు, మహేశ్వరం, కందుకూరు మండలాలు, సరూర్‌నగర్, ఆర్‌కెపురం జిహెచ్ఎంసి డివిజన్ల నుండి పెద్ద సంఖ్యలో తరలివచ్చిన మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, కాలనీ సంక్షేమ సంఘం నాయకులు సబితారెడ్డిని కలిసి విజయ దశమి శుభాకాంక్షలు తెలిపారు. కొన్ని ప్రాంతాల నుండి రాజకీయాలకతీతంగా పలువురు నాయకులు సబితమ్మను కలిసి పండుగ శుభాకాంక్షలు తెలపడం గమనార్హం.వెల్లువలా వచ్చిన నాయ కులు, కార్యకర్తలు, అభిమానులు, పలు కాలనీలవాసులు, వివిధ గ్రామాల ప్రజల రాకతో జిల్లెలగూడ ఆర్‌సిఐ రోడ్డులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం కోలాహలంగా మారింది.తనను కలిసి శుభా కాంక్షలు తెలిపిన వారందరికీ ప్రతిగా సబితారెడ్డి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## మీర్‌పేట్‌లో ఘనంగా విజయ దశమి వేడుకలు


మీర్‌పేట్‌లోని చారిత్రక బురుజు వద్ద విజయ దశమి జెండా ఎగురవేసిన తీగల కృష్ణారెడ్డి: చిత్రంలో మాజీ డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డి, పల్లె పాండుగౌడ్, తీగల నితీష్‌రెడ్డి, తీగల క్రాంతికిరణ్‌రెడ్డి తదితరులు ఉన్నారు

**సరూర్‌నగర్, అక్టోబర్ 3 ప్రభాతవార్త:**
మహేశ్వరం నియోజకవర్గం మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని మీర్‌పేట్ పాత గ్రామంలోనున్న చారిత్రక బురుజు వద్ద విజయ దశమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా తన స్వగ్రామంలో జరుగుతున్న పండుగ సంబరాలకు మహేశ్వరం మాజీ ఎమ్మెల్యే, హైదరాబాద్ నగర మాజీ మేయర్, మాజీ హుడా ఛైర్మన్ తీగల కృష్ణారెడ్డి హాజరయ్యారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే గ్రామ మాజీ సర్పంచ్ స్వర్గీయ తీగల సత్యనారాయణరెడ్డి కుమారుడైన సరూర్‌నగర్ మాజీ ఎంపిపి, మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డి సాంప్రదాయం ప్రకారం గాల్లోకి తుపాకీ పేల్చి గౌరవ వందనం చేశారు. అదే విధంగా తీగల కృష్ణారెడ్డి సైతం తుపాకీతో గౌరవ వందనం చేశారు. అనంతనం తీగల బురుజు వద్ద కాషాయ జెండాను ఎగురవేశారు. ఆ తర్వాత మీర్‌పేట్ చౌరస్తా (టిఆర్ఆర్ చౌరస్తా)లోని కాశీనర్మదేశ్వర స్వామి ఆలయ వద్ద దిష్టిబొమ్మ దహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో మీర్‌పేట్ మాజీ సర్పంచ్ పల్లె పాండుగౌడ్, మాజీ ఉప సర్పంచ్‌లు పల్లె జంగయ్యగౌడ్, కీసర గోవర్ధన్‌రెడ్డి, టిఆర్ఆర్ విద్యా సంస్థల సెక్రటరీ తీగల నితీష్‌రెడ్డి, తీగల క్రాంతి కిరణ్‌రెడ్డి, కీసర శ్రీనివాస్‌రెడ్డి, పెండ్యాల సత్యనారాయణ, తీగల సాయినాథ్‌రెడ్డి, కీసర సుధాకర్‌రెడ్డి, పెండ్యాల శ్రీనివాస్, కీసర హరినాథ్‌రెడ్డి, కీసర కృష్ణారెడ్డి, లతో పాటు మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అలయ్ బలయ్‌కు హాజరైన మాజీ మేయర్ పారిజాత


దత్తాత్రేయను సన్మానిస్తున్న బడంగ్‌పేట్ మాజీ మేయర్ పారిజాత

**సరూర్‌నగర్, అక్టోబర్ 3 ప్రభాతవార్త:**
నగరంలోని నాంపల్లి ఎగ్జిబిషన్‌లో హర్యానా మాజీ గవర్నర్, మాజీ కేంద్ర మంత్రి బండారు దత్తాత్రేయ కుమార్తె విజయలక్ష్మి ఆధ్వర్యంలో జరిగిన దసరా అలయ్ బలయ్ కార్యక్రమానికి బడంగ్‌పేట్ కార్పొరేషన్ మాజీ మేయర్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె దత్తాత్రేయను, విజయలక్ష్మిని సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అదే విధంగా ఈ కార్యక్రమానికి హాజరైన టిపిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేశ్‌కుమార్, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, గడ్డం వివేక్, మాజీ ఎంపి వి.హనుమంతరావు, ప్రజా గాయని విమలక్క, స్త్రీ శిశు సంక్షేమ అభివృద్ధి కో-ఆపరేటివ్ సొసైటీ ఛైర్మన్ బంద్రు శోభారాణిలను కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపారు.

### జిల్లెలగూడ వెంకన్న ఆలయంలో ఘనంగా రావణ దహనం


జిల్లెలగూడ శ్రీవారి ఆలయం వద్ద రావణ దహనం నిర్వహిస్తున్న దృశ్యం

**సరూర్‌నగర్, అక్టోబర్ 3 ప్రభాతవార్త:**
జిల్లెలగూడలోని చారిత్రక మత్స్యావతారు వెంకటేశ్వర స్వామి ఆలయంలో విజయ దశమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఆలయ ఇఓ శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సాంప్రదాయం ప్రకారం రావణుడి భారీ దిష్టిబొమ్మను దహనం చేశారు. పండుగ సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తులు, గ్రామస్తులు, కాలనీవాసులతో కిక్కిరిసి పోయింది. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, ఆలయ పూజారులు, సిబ్బంది పాల్గొన్నారు.